1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 15 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com



దేశం ఓ గొప్ప మేధావిని కోల్పోయింది







- కార్మిక, కర్షక గొంతై నినదించిన వీరుడ లాల్ సలాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- ఏచూరి మృతికి సంతాపంగా 72 మీటర్ల రెడ్ క్లాత్ తో భారీ ర్యాలీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దేశం ఓ గొప్ప మేధావిని కోల్పోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన 72 ఏళ్ళల్లో మృతి చెందగా 72 మీటర్లతో కూడిన రెడ్ క్లాతో భారీ ప్రదర్శన నిర్వహిచి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ అర్ధ శతాబ్దకాలం పాటు దేశ రాజకీయా లలో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు. ప్రతి కీలక సమయంలో దేశంలోని ప్రజా సమస్యలను వెలికితీయడంలో, వాటికి పరిష్కార మార్గాలను సూచించడంలో ఏచూరీ ముందు ఉండేవారని తెలిపారు. మతతత్వ రాజకీయా లు దేశానికి ఎంత ప్రమాదమో ఎప్పటికప్పుడు తెలియజేస్తూ , వాటి ప్రభావాన్ని తగ్గించే కృషి చేశారని అన్నారు. అలాంటి రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా లౌకిక రాజకీయాలను ముందుకు తీసుకురావడంలో, దేశంలోని అన్ని రాజకీయ సమూహాలను అందుకు సిద్ధం చేయించడంలో సీతారాం ఏచూరీ చివరి వరకూ కృషి చేశారని అన్నారు. కేవలం దేశ రాజకీయాలనే కాక , దేశం చుట్టూ ఉన్న సరిహద్దు దేశాల సమస్యలను పరిష్కరించడంలో సైతం సీతారాం ఏచూరీ కృషి చేశారని తెలిపారు. ఏచూరీ అకాల మరణం కేవలం వామపక్ష , కమ్యునిస్టు ఉద్యమాలకే కాక మొత్తం దేశానికి తీవ్రమైన లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరం మల్లేశం, మానిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ, నర్సింలు, ప్రవీణ్, యాదగిరి, నాయకులు అశోక్, బాల్ రాజు, నర్సింలు, కృష్ణ మూర్తి, రాజు, విజయ్, శాంత కుమార్, సంజీవ్, ఏజాజ్, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళ్లు..







నవతెలంగాణ-కంది

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభను మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. పార్లమెంటు లో ప్రజాసమస్యలు ప్రస్తావించడం, దేశంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు ప్రస్తావించటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఏచూరి ఇచ్చే సూచనలు పాలక, ప్రతి పక్షాలకు దిక్సూచిగా ఉండేదని, వారి మరణం దేశ ప్రజలకు తీరని లోటు అన్నారు. 22 ఏండ్లకే ఉద్యమంలో అడు గుపెట్టి తన జీవిత కాలమంతా ప్రజా శ్రేయస్సు కోసమే అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలోనరసింహులు, నిజాముద్దీన్, ప్రభాకర్ గౌడ్, బాలకృష్ణ, సునీత, రాజేష్, చంటి, రూప, రంజానాయక్, ఖదీర్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.


పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని శ్రామికభవన్‌లో వామపక్షాల దిక్సూచి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డిలు మాట్లాడుతూ.. సిద్ధాంతాలకు కట్టుబడి నిబద్దతతో పార్టీలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామ పక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశా నిర్దేశం చేశారన్నారు. దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి సుదీర్ఘ కాలం పాటు క్రియశీలక పాత్ర పోషించిన నేత అన్నారు. తన జీవితకాలం ప్రజా ఉద్యమాలకు అంకితమై నిబద్దతో పనిచేశారని తెలిపారు. ఏచూరి నడిచిన బాట ఆదర్శప్రాయమని, ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందు న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్జున్, మల్లేష్, లకాన్, రమణారెడ్డి ,తలారి శ్రీను, ఏడుకొండలు, రామకృష్ణ, ఆంజనేయులు, చక్రధర్ సింగ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ఎస్ఎఫ్ఐ అందోల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళ్లరిర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. ఉద్యమాల గడ్డ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సలర్ ఇందిరాగాంధీని రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఏచూరి మరణం విద్యార్థి లోకానికి, దేశానికి తీరని లోటుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, అక్షయ్, కుమార్ , విక్టోరియా, వైశాలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడటం సీఎంకు తగదు

ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సీఎం రేవంత్ ప్రసంగం చూసిన, ప్రభుత్వ ప్రయివేటు ఉపాధ్యాయుల మధ్య తేడా చూపుతూ చెప్పడం దురదృష్టకరం, ప్రవేట్ ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడడం సీఎంకు తగదని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ హల్ లో ట్రెస్మా ఆధ్వర్యంలో గురు పూజత్సవ వేడుకలకు హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల విషయం లో తేడా తగదని అన్నారు. సిద్దిపేట జిల్లా కు ప్రత్యేకత ఉందని, మీ ప్రయత్నం, కృషి వల్లే పదవ తరగతి ఫలితాల్లో సిద్దిపేట అగ్రగామిగా ఉందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల చిత్తశుద్ధి మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో కొద్ది తేడాతో రెండవ స్థానంలో ఉన్నామని అన్నారు. జీతాలు తక్కువ ఉండచ్చుకానీ, సామర్థ్యం విషయంలో ప్రయివేటు టీచర్లు బాగా ఉన్నారని అన్నారు. ఒకరిని మెచ్చుకునే క్రమంలో ఒకరిని కించపరిచే వ్యాఖ్యలు సీఎం స్థాయి మనిషికి తగదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పరుచు కానీ, ప్రయివేట్ పాఠశాల లపై చిన్న చూపు తగదన్నారు. ప్రయివేటు ఉపాధ్యాయుల గౌరవ ఏర్పాటు సంతోషమని అన్నారు. గురువుల మధ్య భేదం వద్దు, ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయులు ఇద్దరి వృత్తి ఒక్కటేనని అన్నారు. ప్రయివేటు విద్య వ్యవస్థ రాష్ట్రంలో కీలకమైన పాత్ర లో వహిస్తుందన్నారు. తెలంగాణ విద్యారంగంలో నెంబర్ వన్ గా ఉండడం వల్ల కేంద్రం నిధులు తక్కువగా కేటాయిస్తున్నారని, 16వ ఆర్థిక సంఘము సమావేశంలో కూడా చెప్పిన, వెనుకబడిన ప్రాంతాల్లో నిధుల కేటాయింపు ఎక్కువగా ఉంటే, తెలంగాణ పరిస్థితి ఎలా అని ప్రశ్నించనని, తమ రాష్ట్రానికి కూడా నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. బాగా పనిచేయడం కూడా మనకు ఇబ్బందిగా ఉందన్నారు. బాగా పనిచేసే వారిని ప్రోత్సహించడం ముఖ్యమని, సీఎం రేవంత్ కూడా ఆలోచన చేయాలన్నారు. ప్రయివేటు పాఠశాలల పట్ల చిన్నచూపు తగదని, ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్స్ రెండు కండ్ల వంటివి అని అన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులను ప్రభుత్వం చిన్నచూపు చూసిందని, 10 నెలలు అయిన నిధులు రాలేదన్నారు. బెస్ట్ ఆవేలబుల్ స్కూల్ నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు టీచర్ ల కోసం ఐదు లక్షల బీమా స్వంతంగా చేసినానని, ఈ ఏడు కూడా 5 లక్షల ఉచిత భీమా పథకం అందిస్తామన్నారు. విద్యార్థులలో నాలెడ్జ్ ఉంది, కానీ మాట్లాడే తత్వం పెరగాలన్నారు. తల్లిదండ్రుల విలువ పిల్లలకు తెలిసే విధంగా చూడాలని సూచించారు. మన కుటుంబం, మన ఊరు, మన రాష్ట్రం, మన దేశం గూర్చి ఆలోచన వచ్చేలా పిల్లల్లో మార్పు తేవాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పుంతలు తొక్కుతున్న...ఇంజనీరింగ్ రంగం

- ఆవిరి యంత్రం టు ఆధునిక కంప్యూటర్
- ఆజ్యం పోసిన మోక్షగుండం విశ్వేరయ్య
- పారిశ్రామిక విప్లవానికి నాంధి ఆవిరి యంత్రం
- ఉత్పాదక, నిర్మాణ రంగంలో రివర్స్ఇంజనీరింగ్
- సంగారెడ్డి ఐఐటీహెచ్‌లో నూతన ఆవిష్కరణలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'ఇంజనీరింగ్ అంటే శాస్త్ర సాంతికే పరిజ్ఞానాన్ని నిజజీవితంలో అవసరమైన నిర్మాణాలు, వ్యవస్థలు యంత్రాలు, వస్తువులు, పదార్థాలను తయారు చేయదానికి ఉపయోగించే ఒక అధ్యయన శాస్త్రం. ఇంజనీరింగ్ పదం ఇంజన్ నుంచి వచ్చింది. పారిశ్రామిక విప్లవానికి నాంధి పలికిన ఆవిరి యంత్రం మొదలుకొని నేటి ఆధునిక సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ద్వారా అందించే వస్తువులను ఆధునిక సమాజం తన దైనందిన జీవితంలో ఉపయోగిస్తుంది. యంత్రాలు, వంతెనలు, భవనాలు, వాహనాలు, ప్రాజెక్టులు, రహదారులు, కంప్యూటర్లు ఇలా అన్నీ ఇంజనీరింగ్ సృష్టించిన అద్భుతాలే. అందుకే ఇంజనీరింగ్ రంగం ఎంతో విశాలమైనదిగా చెప్పవచ్చు. పునాతన కాలంలోనే ఇ ంజనీరింగ్ అనేల భావన ఉంది. ప్రాచీన కాలంలో మన పూర్వీకులు తయారు చేసిన చక్రం, పుల్లీ, లివరు మొదలు భవనాలు, గృహోపకరణాలు, రోడ్లు, రైళ్లు అంతరిక్ష నౌకల వరకు ఇంజనీరింగ్ వినియోగం విస్తరిస్తూ వచ్చింది. మానవ జీవితంలో ఎంతో విశిష్టతను సంతరించుకున్న ఇంజనీరింగ్ రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ సివిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేరయ్య పేరిట సెప్టెంబర్ 15న భారత్, శ్రీలంకతో పాటు ఇతర దేశాల్లో ఇంజనీర్స్ డేగా జరుపుతారు.

ఇంజనీర్స్ డే..

మైసూర్ రాజ్యంలోని ముద్దెనహళ్లిలో 1861 సెప్టెంబర్ 15న జన్మించిన మోక్షగుండం విశ్వేరయ్య బెంగుళూరులో ప్రాథమిక విద్యనభ్యశించారు. మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ డిగ్రీ పొందారు. పూణేలో సివిల్ ఇంజనీరింగ్ చదవి డిప్లమా పొందారు. బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం కోసం పనిచేశారు. 1899లో ఇండియన్ ఇరిగేషన్ కమిషన్‌లో చేరమని ఆహ్వానించబడ్డారు. అక్కడ దక్కన్ పీఠభూమిలో ఒక క్లిష్టమైన నీటిపారుదల వ్యవస్థను అమలు చేశారు. 1903లో పూణే సమీపంలోని ఖడక్వాస్లా డ్యామ్ వద్ద మొదటి సారి ఆటోమేటిక్ వీర్ వాటర్ ఫ్లడ్‌గేట్‌ల వ్యవస్థను రూపొందించారు. ఆ గేట్లు రిజర్వాయర్‌లో నిల్వ స్థాయిని గరిష్ట స్థాయికి పెంచడంతో డ్యామ్‌కు ఏలాంటి నష్టం వాటిల్లలేదు. అదే వ్యవస్థను గ్వాలియర్‌లోని టిగ్రా డ్యామ్ వద్ద, తర్వాత కర్ణాటకలోని మైసూర్ వద్ద ఉన్న కేఆర్ఎస్ డ్యామ్ వద్ద కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొల్లాపూర్ సమీపంలోని లక్ష్మీ తలవ్ డ్యామ్‌కి ఛీఫ్ ఇంజనీర్ అయ్యారు. 1909లో మైసూర్ రాష్ట్ర ఛీఫ్ ఇంజనీర్‌గా చేరారు. తుంగభద్ర డ్యామ్‌కు ఇంజనీర్ల బోర్డు ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. 1912లతో మైసూర్ దివాన్‌గా నియమించబడ్డారు. మైసూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంలో విశ్వేశ్వరయ్య సృజనాత్మక ప్రతిభ దాగి ఉంది. పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనకు 1955లో భారత అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నను ఇవ్వ బడింది. లండన్ ఇతర దేశాల్లోనూ ఆయన అనేక పురస్కారాలను అందుకున్నారు.

ప్రాచీన కాలం నుంచి ఆధునీక సమాజం వరకు

ప్రపంచ ప్రాచీన వింతలుగా పేర్కొనబడుతున్న పిరమిడ్లు, వేలాడే ఉద్యానవనాలు, ఫారోస్ లైట్ హౌస్, డయానా దేవాలయంతో పాటు అనేక కట్టడాలు అనాటి ఇంజనీరింగ్ విద్యకు తార్కానాలుగా నిలుస్తాయి. నవీన వింతల్లో చెప్పబడే తాజ్ మహల్, చైనా గొప్ప గోడ, మాక్సిమస్ సర్కస్, బాసిలికా చర్చి, పిసా వాలుతున్న గోపురం వంటి అత్యద్భుతాలెన్నో ఇంజనీరింగ్ నిపుణుల సృజనశీలతకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. 1698లో ఆవిరి యంత్రంలో పునాదులు పడిన పారిశ్రామిక విప్లవం అంతటితో ఆగిపోలేదు. మెకానికల్ ఇంజనీరింగ్ కొత్త పుంతలు తొక్కి అనేక ఆధునిక యంత్రాల తయారీకి నాంధిపలికింది. ఆ తర్వాత రసాయనాల కోసం కెమికల్ ఇంజనీరింగ్, ఖనిజాల కోసం మెటలర్జికల్ ఇంజనీరింగ్ ప్రత్యేతలను సంతరించుకున్నాయి. 1800లో సాధించబడిన ఎలక్ట్రిసిటీ పరిశోధనలతో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఆ తర్వాత ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రత్యేకంగా చెప్పుకోదగినవి. అనేక ఆవిస్కరణలతో ముందుకు సాగుతూ కంప్యూటర్ ఇంజనీరింగ్‌తో సమాచార, సంచార, సాంకేతిక రంగాలు సృష్టించబడ్డాయి. తొలుత సాధారణ విద్యతో మొదలై ఐటీఐ, పాలిటెక్నిక్, ఉన్నత విద్యను దాటి 21వ శతాబ్దంలో ఇంజనీరింగ్‌లో ఉన్నత విద్య సామాన్య వృత్తి విద్యగా మారింది. సివిల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, కెమికల్, ఏరోనాటికల్, ఆటోమొబైల్, సాఫ్ట్‌వేర్ ఇలా అనేక ఇంజనీరింగ్ కోర్సులు వచ్చాయి. ఆర్టిఫిషల్ ఇంజనీరింగ్‌తో ప్రపంచంలో అనేక అధ్భుతాల్ని సృష్టించబడుతున్నాయి.



సంగారెడ్డి సిగలో ఐఐటీ

ఇంజనీరింగ్‌లో వచ్చిన నూతన ఆవిష్కరణ ఫలితంగా రాష్ట్రంలో నిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందింది. సంగారెడ్డి సిగలో ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థ ఉంది. వినూత్నమైన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఐఐటీ కంది కేంద్ర బింధువుగా మారింది. ఇటీవల డ్రైవర్ లేకుండా నడిచే వాహనాన్ని ఐఐటీ విద్యార్థులు ఆవిష్కరించారు. ఇంకా ఎన్నో కొత్త ఆవిష్కరణలో ఇంజనీరింగ్ విభాగాన్ని మరింత సాంకేతికంగా అభివృద్ధి చేయడంలో ముందున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం నమ్మశక్యం కాని కాలపరిమితుల్లో పూర్తి చేసిన అనుభవాలున్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే అత్యద్భుతమైన సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌గా పేరొందింది. అంతటి ప్రాజెక్టు నిర్మాణాన్ని మూడేళ్ల కాలంలోనే పూర్తి చేయడం అంటే ఇంజనీరింగ్ రంగంలో వచ్చిన నూతన ఆవిష్కరణ పలితమేనని పలువురు ఇరిగేషన్ ఇంజనీర్లు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు రిజర్వాయర్లు, లిఫ్టులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం నిర్ణీత గడువులోపే పూర్తి చేయబడ్డాయి. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు వంటి సివిల్ ఇంజనీరింగ్‌లో వచ్చిన ఆధునీక మార్పుల వల్లనే త్వరిత గతిన పూర్తి చేయగలిగామని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట వంటి జిల్లాల్లో పారిశామిక రంగం విస్తరిస్తుంది. భవన, రహదారులు, వంతెనల నిర్మాణాల్ని పరిశీలిస్తే కూడా ఎంతో వేగం పెరిగింది. హైదరాబాద్-నాందేడ్ జాతీయ రహదారి అత్యాధునిక పద్ధతుల్లో వంతెనలు, డైవర్షన్స్, సర్వీస్ రోడ్లు, జంక్షన్లను నిర్మించారు. ఇతర రాష్ట్ర, జాతీయ రహదారుల నిర్మాణంలోనూ కొత్త దనం కనిపిస్తుంది. భవన నిర్మాణ రంగంలో ఎంతో అధ్బుతాలు సాధిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. ఉమ్మడి మెదక్ వంటి ప్రధాన పట్టణాల్లో భవన నిర్మాణం పుంజుకుంది. ఆకాశాన్ని తాగేలా అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. సమాచార, కమ్యూనికేషన్ రంగంలోనూ కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ప్రపంచ సాఫ్ట్ వేర్ దిగ్గజ కంపెనలన్నీ హైదరాబాద్ గుమ్మం తడుతున్నాయి. మన ప్రాంతంలోని ఇంజనీరింగ్ ప్రతిభావంతులకు మంచి ఉపాధి అవకాశాలు వస్తున్నాయి.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాసనగర్‌కాలనీలో ఉన్న హిందూ స్మశానవాటికలో రూ.20 లక్షలతో సుమారు 100 మీటర్ల సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందంర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎక్కడ లేనివిధంగా అన్ని అంగులతో హిందూ స్మశానవాటికను తీర్చిదిద్దుతానన్నారు. అలాగే నూతన బోర్వెల్, వెయిటింగ్ హాల్, గార్డెనింగ్, వాల్ పెయింటింగ్, కమాన్, శివుడి కాటికాపరి విగ్రహాలు కొరకు ప్రతిపాదన పూర్తి చేసి త్వరలోనే నిధులు మంజూరు చేయి ంచి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏతం ప్రభు, సీఎం మల్లేష్, బుల్లా అశోక్, బల్ల నర్సింగ్ రావు, సుంకు స్వామి, నర్సింహా, నాగరాజు, కృష్ణ, శిరోమణి, ఎల్లం, నిఖిల్, రఫీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించి జహీరాబాద్ చరిత్రను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని రంజోల్ శివాజీనగర్ కాలనీ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాలవారు కలిసి అన్ని పండుగలు నిర్వహించుకోవడం జహీరాబాద్ కు ఉన్న చరిత్ర అని.. ఈ చరిత్రను ఎల్లవేళలా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హరీశ్‌రావును కలిసిన పైతర సాయికుమార్

నవతెలంగాణ-మునిపల్లి

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు పైతర సాయికుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను ఖండించాలని.. వారు ఇచ్చిన హామీలు అమలు పరిచే వరకు ప్రజల పక్షాన పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిల్లోడి నాగేష్, బోడపల్లి శ్రీనివాస్ కన్నా, మునిపల్లి మేతరీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సర్వమతాల సారం ఒక్కటే..

నవతెలంగాణ-జహీరాబాద్

సర్వ మతాల సారం ఒక్కటే అని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్యానగర్ శివాజీ సేన గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శనివారం నిర్వహించిన విగ్నేశ్వరుని పూజ, అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలోనే శాంతియుతమైన జహీరాబాద్ నియోజకవర్గంలో అన్ని మతాలవారు ఒకరిపట్ల ఒకరు గౌరవం వినియంతో ఉండడమే ప్రధాన కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు వారితో పటు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మాన్కల్ సుభాష్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రెడ్డి , ఉత్సవ కమిటీ సభ్యులు తరులు పాల్గొన్నారు .

రాయికోడ్ ఎస్ఐగా ఎస్.నారాయణ



నవతెలంగాణ-రాయికోడ్

రాయికోథ్ నూతన ఎస్ఐగా ఎస్.నారాయణ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరక ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కృష్ణయ్య సంగారెడ్డి ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లడంతో.. నారాయణ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతకు విగతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



గణేష్ మండపాలను దర్శించుకున్న కార్మిక నాయకులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని లక్ష్మీనగర్, పోచమ్మ బస్తీల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను రాష్ట్ర కార్మిక నాయకులు లక్ష్మా రెడ్డి, వరప్రసాద్ రెడ్డిలు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి దంపతులు, స్థానికులు రవితేజ, సతీష్, దిగంబర్, వెంకీ, సురేష్, సంతోష్, నారాయణ, భాస్కర్, సాయి, నవీన్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



కాశెట్టి టౌన్‌షిప్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట కాశెట్టి టౌన్షిప్ అసోసియేషన్ వినాయక్ ఆధ్వర్యంలో శనివారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కాగా వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సదాశివపేట సీఐ మహేష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కులాలు, మతాలకు అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శమన్నారు. అనంతరం విగ్రహ కమిటీ సభ్యులు సీఐ మహేష్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వొగ్గు గణేష్, పాండు, చంద్ర శేఖర్, విట్టల్, సంఘశెట్టి, సోంశెట్టి, గోపాల్, శేఖర్, లాల్ బహదూర్ సింగ్, ప్రభు, సంగమేష్,శివ, శ్రీను, తిరుపతి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చినిగేపల్లి, మెటల్‌కుంట గ్రామాలతోపాటు.. రేజింతల్ యూత్ కమిటీ యువకులు, భక్తుల ఆధ్వర్యంలో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరిగేలా ఎస్సై రామానాయుడు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

మునిపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని మేళాశాంఘం బసవేశ్వర సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్యమో.. మహాప్రభో



- ఓపీకి సరిపడా మందులు లేక ఇబ్బంది
- పీహెచ్‌సీలో మందుల, టీకాల కొరత
- సర్వరోగ నివారిణిగా పారాసిటమాల్ పంపిణీ
- సబ్‌సెంటర్లలో డాక్టర్ల కొరత..
- ప్రయివేటు ఆసుపత్రులకు క్యూ కడుతున్న రోగులు

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఉప కేంద్రాలు, ఆయుష్ దవాఖానాలు మండలంలో నడుస్తున్నాయి. వివిధ రకాల వ్యాధుల చికిత్స కోసం నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. వీరందరికీ ఉచితం వైద్యం చేయడంతోపాటు, మందులు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. కానీ రోగులకు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత రెండు నెలలుగా పీహెచ్‌సి, సబ్‌సెంటర్లలో సరిపడా మందులను అందుబాటులో ఉంచడం లేదు. దాంతో చేసేదేమీ లేక రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. పలు రకాల మందులు ప్రభుత్వం నుంచి సరఫరా కావడం లేదు. ముఖ్యంగా బీపీ, షుగర్, గ్యాస్, సమస్యలకు సంబంధించిన మందు బిళ్లలతో పాటు సీజనల్ వ్యాధులకు ఇచ్చే పలు మందులు దొరుకడం లేదని రోగులు చెబుతున్నారు. కొన్ని రకాల మందుల కోసం నేషనల్ హెల్త్ స్కీమ్ నుంచి నిధులు సమకూరుతాయి. ఇవి నేరుగా ఆయా పీహెచ్‌సీలకు జమ చేయగా.. అక్కడున్న అవసరాలకు అనుగుణంగా మందులను కొనుగోలు చేస్తారు. ఈ ప్రక్రియ సరిగ్గా జరుగుతుందా? లేదా అనేది పలు అనుమానాలకు తావిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే మందులు మాత్రం పీహెచ్ సి లకు అందడం లేదని ఆయా గ్రామాల గ్రామీణ వైద్యాధికారులు పేర్కొంటున్నారు.గత కొన్ని నెలలుగా రోగులకు పంపిణీ చేసే డైక్లోఫెనాక్, టాబ్లెట్లు, ఇంజక్షన్లు, బి12 టాబ్లెట్లు, వివిధ రకాల ఆయింట్మెంట్లు, ప్రభుత్వం నుంచి సరఫరా కావడం లేదని క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు.

ప్రతీరోజు 300కు పైగానే ఓపీ..

మండల స్థాయి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వివిధ సమస్యలతో ప్రతిరోజు 250 నుండి 350 వరకు అవుట్ పేషంట్ల తాకిడి ఉంటుంది. అలాగే ప్రతీ సోమవారం 400 పైగానే ఓపి పెరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులకు రూముల రద్దీ పెరిగినప్పటికీ ఆసుపత్రిలో సరిపడా మందలు లేకుండా పోతున్నాయి. పైగా వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సబ్ సెంటర్‌కు మండల కేంద్రంతో పాటు, దిగ్వాల్, జహీరాబాద్, న్యాల్కల్, రాయికోడ్ పీహెచ్‌సీల పరిధి నుండి కూడా నిత్యం రోజులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. పెరిగిన ఓపీకి అనుగుణంగా సరిపడా మందులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించిన వాటి రిపోర్టులను రోజుల తరబడి సిబ్బంది ఇవ్వడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ డయాగ్నొస్టిక్ సర్వర్ సమస్య ఇబ్బందిగా మారిందని సిబ్బంది చెప్తున్న మాట. ఓ పక్క మందుల కొరత.. మరో పక్క రక్త పరీక్షల రిపోర్టులు ఇవ్వకపోవడం మూలంగా సమయానికి రోగికి చికిత్స అందకుండా పోతుంది. దీంతో రోగులు చేసేదేమిలేక ఆసుపత్రుల నుండి వెనువిరుగుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.

పనిచేయని ఆసుపత్రి అభివృద్ధి కమిటీలు

ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలను అందించేందుకు ఉద్దేశించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ లు వాటి జాడే లేకుండా పోయింది. అసలు ఆసుపత్రిలో ఇలాంటి కమిటీలు ఉంటాయా? అని కూడా ఎవరికి తెలియని పరిస్థితి. ఈ కమిటీ సమావేశాల్లో ముఖ్యంగా ఆసుపత్రుల్లో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సి ఉన్నప్పటికీ వాటి పట్టింపులే లేకుండా పోయాయి. కలెక్టర్, వైద్యాధి కారులతోపాటు శాసనసభ్యులు వివిధ వర్గాల సభ్యులు, ఈ కమిటీలో ఉంటారు. ఈ కమిటీ సభ్యుల సూచనలు, సలహాలు పాటించి రోగులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం వంటి బాధ్యతను వారు కలిగి ఉంటారు. కానీ వీటి జాడేలేకుండా పోయింది.

ప్రయివేటు ఆసుపత్రులకు క్యూ..

ప్రభుత్వం సకాలంలో మెడిసిన్ సరఫరా చేయకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా షుగర్, బీపీ పేషెంట్లు నిత్యం ట్యాబ్లెట్లు వేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే శరీరం నియంత్రణ తప్పుతుంది. షుగర్ పెరుగడం, బీపీ పెరుగడం, తగ్గడం లాంటి పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది. ఆస్పత్రిల్లో ఈ మందులు లేకపోవడంతో కొందరు ప్రయివేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. దాంతో రోగుల జేబులు గుల్ల అవుతున్నాయి. ఇంకొందరు కొనలేక ఉత్తగానే ఉండి పోతున్న పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని ఈదుల పల్లి గ్రామంలో పది రోజుల క్రితం అక్కడి ఆశా వర్కర్ బీపీకి మాత్రలకు బదులు వేరే మాత్రలు అందజేయడంతో అవి రియాక్షన్ అయి సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా మందుల కొరత వల్ల ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంటుంది.

మందుల కొరత లేదు..

ప్రస్తుతం పీహెచ్‌సీలో ఎలాంటి మందుల కొరత లేదు. గత రెండు రోజుల క్రితం కొంత స్టాక్ వచ్చింది. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు సిబ్బం దిని అప్రమత్తం చేస్తున్నాం. గ్రామాలలో ఆశ, ఏఎన్ఎం ల ద్వారా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నాం. మండలంలో ఎక్కడ కూడా ఎలాంటి కేసులు నమోదు కాలేదు. ఓపి సంఖ్య పెరిగిన మాట వాస్తవం. ప్రతి సోమవారం అవుట్ పేషెంట్ల సంఖ్య 400 వరకు ఉంటుంది. అందుకు అనుగుణంగానే సిబ్బందిని గురించి వైద్య సేవలను అందిస్తున్నాం. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని నయమయ్యే విధంగా సంగారెడ్డి జిల్లా కేంద్రాలకు రిఫర్ చేస్తున్నాం. ఆరోగ్య మహిళ అవుట్ పేషెంట్లు 50 మంది వరకు వస్తున్నారు.

– రమ్య, మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి

ప్రయివేటు మెడికల్‌లో మందులు కొంటున్నాం..

వర్షాకాలం కావడంతో మా గ్రామంలో సీజనల్ వ్యాధులు వస్తున్నాయి. చూపించుకు నేందుకు మండలంలోని ప్రభుత్వాస్పత్రికి వెళ్తే అక్కడ సరైన మందు లు లేవు. ఉన్న మందులను ఇచ్చినా జ్వరాలు తగ్గడం లేదు. రోగులు చేసేదేమీ లేక సంగారెడ్డి, జహీరాబాద్ పట్ట ణాలకు వెళ్లి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చూపించుకోవాల్సి వస్తు న్నది. వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయి. మా దగ్గర డబ్బుల్లేక ప్రభుత్వాస్పత్రికి వెళ్తే అక్కడ సరిగా చూస్తలేరు.

–చంద్రమ్మ, వృద్ధురాలు

ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- నవ సమాజ నిర్దేశకులు గురువులు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయులకు రూ.5 లక్షల ఉచిత ప్రమాద బీమా



నవతెలంగాణ-పటాన్‌చెరు

నవ సమాజ నిర్దేశకులైన ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రయివేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న 3000 మంది ఉపాధ్యాయులకు సొంత నిధులతో రూ.5 లక్షల ఉచిత ప్రమాద బీమా అందించబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో శనివారం ఎర్పాటుచేసిన పటాన్ చెరు నియోజకవర్గస్థాయి ప్రయివేటు పాఠశాలల గురుపూజోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత ప్రభావితమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. ప్రతీ విద్యార్థిని భావి భారత పౌరులుగా తీర్చిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యా యులపై ఉందన్నారు. విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాల యాజ మాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రయివేటు పాఠశాలల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. భవిష్యత్తులోను అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు శేఖర్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాయత్ సమాజ్ కృషి అభినందనీయం



నవతెలంగాణ జహీరాబాద్

విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు లింగాయత్ సమాజ్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని హైదరాబాద్ అడిషనల్ ఎస్పీ విశ్వప్రసాద్ అన్నారు. వివిధ పాఠశాలలు, రంగాల్లో ప్రావీణ్యాన్ని చూపించిన లింగాయత్ సమాజ్ విద్యార్థులకు స్థానిక బసవ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పి రామ్మోహన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నింటికంటే ఉత్తమమైనది విద్య అని..విద్యారంగంలో ప్రావీణ్యం పొందిన వారు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారన్నారు. నేడు పాఠశాలల్లో కూడా పోటీతత్వం పెరిగిపోయిందన్నారు. దానికి అనుగుణంగానే విద్యార్థుల్లో కూడా పోటీతత్వం పెరిగిపోయి లక్ష్యాన్ని సాధిస్తున్నారన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు వారి లోపల దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసేందుకు ఎంతో ఉపయోగప డుతుందన్నారు. ప్రతీయేడు లింగాయత్ సమాజ్ వారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తాను కూడా ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సీఐ శివలింగం, లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రాజుషడ్కర్ ఆర్ సుభాష్, బసవరాజ్ పాటిల్ , రమేష్, మజ్జిగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా బెల్టు షాపులు..

- ఫిర్యాదు చేసినా.. కార్యదర్శి పట్టించుకోవట్లేదు
- గ్రామస్తుల ఆరోపణ



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల కేంద్రంలో మద్యం బెల్టుషాపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు మద్యం విచ్చలవిడిగా దొరుకుతున్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు మద్యం దొరుకుతుండడంతో.. చాలా మంది మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. పొద్దంతా చేసిన కూలీ డబ్బులను బెల్టు షాపులకే ఖర్చు చేస్తున్నారని.. దాంతో కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇదివరకే సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. గ్రామ కార్యదర్శికి అనేక సార్లు చెప్పిన నిమ్మకునీరెత్తినట్టు వ్యవరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ కార్యదర్శి స్పందించి.. బెల్టు షాపులను మూసేయించాలని కోరారు.

శేఖాపూర్‌లో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

మండల పరిధిలోని శేఖపుర్‌లో రోడ్లన్ని ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని సదరు గ్రామస్తులు మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే స్పందించి శుక్రవారం సాయంత్రం గ్రామంలో పర్యటంచారు. రోడ్లను పరిశీలించి.. వెంటనే మరమ్మతులు చేయాలని జె.జె కాంట్రాక్ట్ అధినేత జావీద్‌ను కోరగా.. గంటల వ్యవధిలోనే పనులు ప్రారంభించారు. రోడ్డు సమస్య తీరనుండడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ.. డాక్టర్ చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తాత్కాలిక మరమ్మతులు కాకుండా ఆర్‌అండ్‌బి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని శాశ్వతంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. జహీరాబాద్ పట్టణం నుంచి శాఖాపూర్ వరకు ఉన్న రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే జాతర ఉండడంతో వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని.. కనుక వారికి ఇబ్బంది జరగకుండా రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టాలని ఉత్సవ కమిటీ నాయకులు కోరారు.

గణనాథునికి కార్పొరేటర్ సింధు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతినగర్ డివిజన్లోని పలు కాలనీల్లో గల వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎల్ఐజి, బొంబాయ్, మ్యాక్ సొసైటీ, ఏంఐజిలలో ఏర్పాటు చేసిన గణనాథులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మ్యాక్ సొసైటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని, నిమజ్జన కార్యక్రమం ముగిసేవరకు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు. పండుగలు అందర్నీ ఒకచోట చేర్చి ఐక్య మత్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

'మంత్రుల కమిటీ'ని ఉపసంహరించుకోవాలి

- న్యాయమూర్తితో కమిషన్ వేయాలి
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అందోలు మల్లేశం



నవతెలంగాణ-జోగిపేట

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అందోలు మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం ఆయన జోగిపేటలో మాట్లాడుతూ.. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం సమంజసం కాదన్నారు. ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నించారు. ఏకంగా మంత్రుల కమిటీలోనే మాలలకు అన్యాయం జరిగితే.. ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుందన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలల కు ఎలా న్యాయం జరుగుతుందని విమర్శించారు. ఈ కమి టి స్థానంలో న్యాయమూర్తితో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగల జనాభా కంటే మాల, మాల ఉపకులాల జనాభా ఎక్కువగా ఉందనీ,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కమిటీతో మాలలకు అన్యాయం జరుగుతుంద న్నారు. మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మొండిగా నిర్ణయాలు తీసుకుంటే గతంలో చంద్రబాబుకు పట్టిన గతే తెలంగాణ కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దీనబాందవ్, నియోజకవర్గ నాయకులు మ్యాతరి కరుణాకర్, మండల ఉపాధ్యక్షులు పరిపూర్ణం, మండల ముఖ్య సలహాదారులు బహుజన ప్రసాద్, సటికే రాజు, దాసరి దుర్గయ్య, పెండ గోపాల్, చెట్టయ్య, అరుణ్ కుమార్‌పాల్గొన్నారు.

రెండేండ్లుగా నిలిచిన ఏటీఎం సేవలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఏటీఎం సేవలు గత రెండేండ్ల నుంచి నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాత్రం డబ్బుల అవసరం వచ్చినా.. బీదర్, నారాయణఖేడ్, జహీరాబాద్‌లాంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైతం డబ్బులు దొరకని దుస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. ఏటీఎం పరిస్థితి గురించి ఇప్ప టికే పలుమార్లు బ్యాంకు అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ఏటీఎం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మనూర్

ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సోదరుడు పి.చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ మండల నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె దిగంబర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, బషీరెడ్డి యువ నాయకులు సిద్ధారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రాజ నర్సిములు, మతిన్ తదితరులు పాల్గొన్నారు

సీఐటీయూ ఆధ్వర్యంలో సీతారం ఏచూరికి నివాళ్లు



నవతెలంగాణ-సిర్గాపూర్

మండలంలోని సిర్గాపూర్‌లో సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కార్మిక పార్టీ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు అన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ.. కమ్యూనిస్టు ఉద్యమాల వైపు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేస్తూ విద్యార్థి దశనుండే ఉద్యమాల బాట పట్టారన్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేకిస్తూ జెఎన్యు విద్యార్థి అధ్యక్షుడిగా ఉద్యమం నిర్వహించి అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీతో రాజీనామా చేయించారన్నారు. ప్రపంచ రాజకీయ ఆర్థిక సామాజిక అంశాల పట్ల విశేష అవగాహన కలిగిన రాజకీయ తత్వవేత్త అన్నారు. దేశంలో లౌకిక శక్తులను ఏకంచేసి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కీలకభూమిక పోషించారన్నారు. ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ హక్కుల చట్టాలను తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. నమ్మిన సిద్ధాంతం, సమసమాజ స్థాపన లక్ష్యం కోసం తుదిశ్వాస వరకు కృషి చేశారన్నారు.కార్యక్రమంలో నాయకులు సతీష్, కార్మికులు లక్ష్మయ్య, సాయిలు, నర్సింలు, సాయిలు ఉన్నారు.

వార్డుల వారిగా ఓటర్ జాబితా విడుదల

జడ్పీ సీఈఓ ఎల్లయ్య

నవతెలంగాణ - తూప్రాన్



తూప్రాన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల డ్రాఫ్ట్ పోలింగ్ వార్డుల వారీగా ఓటరు జాబితాను మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో సిహెచ్ ఎల్లయ్య విడుదల చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డుపై మండలంలోని గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయంలోని నోటీస్ బోర్డ్‌పై స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వార్డుల వారిగా ఓటరు లీస్టులను పంచాయతీ కార్యదర్శులు వారి కార్యాలయాల్లో ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, ఎంపీవో సతీష్, ఏపీఓ సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

సీతారాం ఏచూరికి ఎస్ఎఫ్ఐ ఘన నివాళులు

నవతెలంగాణ-టేక్మాల్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరమని దేశం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బస్వరాజు, హాస్టల్ కమిటీ సభ్యులు రాజు, కిరణ్, సంతోష్, నాని, క్రాంతి, ప్రసాద్, ప్రవీణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి

దడమే మనందరి బాధ్యత

నవ తెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శ్రీశైలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం, చిరుధాన్యాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్న పౌష్టికాహారంతో తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, శిశువు పుట్టిన గంటలోపు ముర్రు పాలు పట్టించడం ద్వారా ఆరోగ్యవంతంగా ఎదుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సూపర్వైజర్ వసంత, ఏఎన్ యం దుర్గాదేవి అంగన్వాడీ టీచర్లు సంధ్యా బాలమణి శివ లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు అనుసూయ, లక్ష్మీ, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

యావపూర్‌లో సీజనల్ వ్యాధులపై అవగాహన



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో సిహెచ్ ఎల్లయ్య అవగాహన కల్పించారు. యావపూర్ గ్రామపంచాయతీ సందర్శించి ప్రతి ఇంటిలో పరిశుభ్రత పాటించాలని, ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, ఎంపీఓ సతీష్,స్థానిక పంచాయతీ కార్యదర్శి అనిత,ఏఎన్ఎం, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ దొంగకు గ్రామస్థుల దేహశుద్ధి

నవతెలంగాణ - తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీలోని అల్లాపూర్ వెంచర్లో బోర్ మోటార్ కేబుల్ వైర్ చోరీ చేస్తున్న రామ్ సింగ్‌ను స్థానికులు పట్టుకున్నారు. వెంచర్లో కేబుల్ వైర్ దొంగిలించిన తర్వాత పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో కేబుల్ వైర్లు కాలుస్తూ కాపర్‌ను బయటకు తీసే సమయంలో స్థానికులు గమనించి దొంగను పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఇతడు రాత్రి సమయాలలో బోర్ కేబుళ్లు, తూప్రాన్ చుట్టు ప్రక్కల వెంచర్లలో దొంగతనాలు చేస్తూ పట్టుబడడం ఇంతకుముందు కూడా కేబుల్ వైర్లను దొంగతనం చేస్తూ కేబుల్ నుంచి కాపర్‌ను విడదీసి అమ్ముకొనేవాడు. రామ్ సింగ్‌ను స్థానికులు పట్టుకుని వెంచర్ గేటుకు కట్టేసి దేహశుద్ధి చేసిన తర్వాత స్థానిక తూప్రాన్ స్టేషన్లో పోలీసులకు అప్పచెప్పారు.

మహిళా అదృశ్యం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట ఉమ్మడి మండలం సాజు తండాకు చెందిన మాలోత్ లలిత(48) సెప్టెంబర్ 11వ తేదిన ఉపాధి హామీ డబ్బులు తీసుకుని రావడానికి మాసాయిపేటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ కూడా పనిచేయటం లేదు, చుట్టుపక్కల వారి బంధువుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. లలిత కూతురు జరుపుల దేవి ఫిర్యాదు మేరకు ఎస్సై చైతన్య రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

పెద్ద చెరువుకట్టను శుభ్రపరుస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కమిషనర్ ఖాజా మోహినుద్దిన్ ఆదేశాల మేరకు తూప్రాన్ పట్టణం లోని పెద్ద చెరువు కట్టను వినాయక నిమజ్జనాల కొరకు శనివారం పారిశుద్ధ్య కార్మికు లు శుభ్రపరిచారు. చెరువు కట్టపై ఉన్న అపరిశుభ్రమైన అన్ని ప్రాంతాలను పారిశుద్ధ్య కార్మికులు పూర్తిగా శుభ్రం చేశారు. వినాయక్ తూప్రాన్ పట్టణంలోని వినాయక నిమజ్జనాల కొరకు పెద్ద చెరువు కట్టపై వినాయక భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవ తెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన చేటారి మణెమ్మకు సీఎంఆర్ఎఫ్ రూ.60 వేలు చెక్కును శనివారం మాజీ ఉపసర్పంచ్ కొండూరి సంతోష్ కుమార్ నేరుగా అందజేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చెక్కును అందజేసినట్లు సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అవుబోతు నాగరాజు, బుద్ధ రాజు, మంగలి సాయి కుమార్ ,తుమ్మ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట

ప్రజలందరినీ ఆ భగవంతుడు ఎప్పుడు మంచిగా చూడాలని, దేవుని ఆశీస్సులు చేగుంట మండల ప్రజలకు ఉండాలని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో చేగుంట మండల మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. యువ చైతన్య ఫ్రెండ్స్ సంఘం వారికి రూ.20 వేలు, సీఎంఆర్ కాలనీ ఏర్పాటు చేసిన వినాయకునికి రూ.5 వేలు, ఆరెకటిక సంఘం వారికి రూ.5 వేలు, పద్మశాలి సంఘం వినాయకుడికి రూ.5 వేలు, మొత్తం రూ.35 వేలు చందాను సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల యువకులు, నాయకులు, పాల్గొన్నారు.

చెరువుకు బుంగ...నీరంతావృధా

చెరువు మొత్తం ఖాళీ

నవ తెలంగాణ-టేక్మాల్

చెరువుకు బుంగపడి నీరంతా వృధా పోవడంతో చేసేదేమీ లేక నోరెళ్ళ పెట్టుకొని, అధికారులు వచ్చి చెరువుకు మరమ్మతులు చేస్తారని ఎదురుచూస్తున్న గిరిజనులకు నిరాశే మిగిలింది. మండల పరిధిలోని శర్మన్ కుంట తండాలోని చెరువు పరిస్థితి. గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తి మట్టం నిండడంతో గిరిజనుల ఆనందాలకు హద్దులు లేకుండా పోయాయి. చెరువు కింద వేసిన నాట్లు పంట చేతికి వస్తుందని ఆనందపడ్డారు. చెరువుకు బుంగపడడంతో నీరంతా వృధా పోతుందని ఇరిగేషన్ ఏఈకి ఫోన్ చేసి సమాచారం అందించినా పది రోజులుగా స్పందించకపోవడంతో వారి ఆశలు నిరాశలయ్యాయి. సుమారుగా ఈ చెరువు కింద 75 ఎకరాలు వరి సాగు అవుతుందని 100 కుటుంబాలు సాగు చేసుకుంటూ జీవనాధారంగా బతుకుతున్నారని తాండాకు చెందిన రమేష్ నాయక్ తెలిపారు. 100 కుటుంబాలు బతుకుదెరువు చెరువు పైనే ఉండడంతో, తమ ఆశలు అడియాశలు అయ్యాయని చెరువు కింద సాగు రెండు ఎకరాల వారి సాగు చేసుకుంటున్న గిరిజనుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తాండలో ఏ గిరిజనుడిని కదిలించినా విషాదమే కనిపిస్తుంది. అధికారులకు చెప్పిన ఫలితం లేకపోవడంతో, గిరిజనులే ముందుకు వచ్చి, సొంత డబ్బులతో జెసిబిని పిలిపించుకొని ట్రాక్టర్లలో మట్టిని తరలించి గండిని పూడ్చుకున్నారు.



కాలయాపన చేస్తున్న అధికారులు

రైతు సంతోష్

తూముకు గండి పడిందని పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు తెలిపినప్పటికిని అధికారులు సంవత్సరం నుంచి కాలయాపన చేస్తున్నారు తప్ప తూము గండి పూడ్చలేదు. ఎవరిని సంప్రదించాలో తెలియదు.



నీరు వృధాగా పోతుంటే బాధనిపించింది

రైతు శ్రీనివాస్

నీరంతా వృధాగా పోతుంటే ప్రాణం కళకళ అయింది. సొంత డబ్బులతో జెసిబిని ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని మట్టితో బుంగను పూడ్చివేసి నీరు బయటకు పోకుండా చేశాము. పదివేల రూపాయల ఖర్చు వచ్చింది.



మరమ్మత్తులు చేస్తామని చెప్పాం

ఏయి పరిణీత

ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ ప్రణీతను వివరణ కోరగా తూముకు గండి పడిందనే విషయం తమ దృష్టికి వచ్చిందని, సిబ్బందిని పిలిపించి మరమ్మతులు చేస్తామని చెప్పామన్నారు.

తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు తక్కువ డేసిబుల్స్ స్పీకర్లను వినియోగించాలి

అధిక శబ్దాలను వెలువరచే డీజేలు ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తాం

వినాయక నిమజ్జనంలో లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోలాయన మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. నవరాత్రులు దగ్గర పడుతున్నందున నిమజ్జనాల ఊరేగింపు సమయంలో తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో, నిమజ్జనం రోజున అధిక శబ్దాలను వెలువరచే డీజేలను వాడవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. అధిక శబ్దాలను వెలువరచే డీజే ఉపయోగిస్తే, డీజే వారితో పాటుగా మండపాల నిర్వహకు లపై కేసులు నమోదు చేస్తామన్నారు. అధిక శబ్దాల వల్ల గుండెపోటు వచ్చి చనిపోతున్నారని ఊరేగింపులు ఆనందకర వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. అధిక వెలుతురును ఇచ్చే లేజర్ లైట్ షో ఏర్పాటు చేయడం వల్ల వినాయకుడి ముందు నృత్యం చేసే వారి కళ్లలోకి ఆ లేజర్ కిరణాలు పడి కళ్ళు పోయే ప్రమాదం ఉన్నదని, ఎట్టి పరిస్థితుల్లో లేజర్ షో, లేజర్ లైటింగ్‌కి అనుమతి లేదన్నారు. అలా కాదని ఎవరైనా లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ఏర్పాటు చేసిన వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ వారి సూచనలు పాటించి ఏలాంటి ప్రమాదాలకు గురికాకుండా మండ పాల నిర్వాహకులు చూసుకోవాలని, పండగలను ప్రశాంతంగా నిర్వహించు కునేందుకు నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-తూప్రాన్



పొతాన్ పల్లి గ్రామంలోని పంట పొలాలను కెవికె శాస్త్రవేత్తలు శనివారం సందర్శించి పంటలను పరిశీలించారు. వ్యవసాయ పద్ధతులపై నూతన సాంకేతిక శిక్షణ నిర్వహించారు. మెదక్ కెవికె శాస్త్రవేత్తలు డా.ఉదయ్ కుమార్ డా.శ్రీకాంత్ పాల్గొన్నారు. కెవికె శాస్త్రవేత్తలు ఇంద్రసేనరెడ్డి వరి పంట పొలాన్ని సందర్శించి వ్యాధి నిర్వహణ, సమీకృత తెగులు నివారణ, కలుపు నివారణ, నేల ఆరోగ్యం, నీటి నిర్వహణ,పంట మార్పిడి గురించి రైతులకు వివరించారు. ప్రోగ్రామ్ లీడ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ సెహగల్ ఫౌండేషన్ గురించి తెలంగాణలోని అన్ని ప్రాజెక్టులపై వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి దివ్యశ్రీ, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్‌లు సిద్దమ్మ, లలిత, కొట్టి వేమనారాయణ, మాజీ సర్పంచ్ సంతోష సిద్దిరెడ్డి, ఎల్ఆర్‌పీలు, రైతులు అంజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, యాదగిరి, మాధవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రు, స్వామి, పాల్గొన్నారు.

ఉత్తంకుమార్ రెడ్డి కమిటీని రద్దు చేయాలి

ఎస్సీ ఎస్ టి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్

మంత్రుల కమిటీతో మాలలకు అన్యాయం జరుగుతుంది

న్యాయమూర్తితో కమిషన్ వేయాలి

నవ తెలంగాణ-నిజాంపేట్



ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా నిజం పేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలీసు బ్యూరో సభ్యుడు ర్యాకం శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని సమితి భావిస్తోందన్నారు.. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటితో తెలంగాణలో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదు. ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నిస్తున్నాము. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది. మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము. ఏకంగా మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగితే..ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుంది. అసలు మాల మంత్రి భాగస్వామ్యం లేని ఈ కమిటిని మేము స్వాగతించడం లేదన్నారు. ఒక రెడ్డి, ఒక మాదిగ, ఒక ఎస్టీ, ఒక బిసి, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు కాని మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరని ప్రశ్నించారు. ఇది మాలలకు జరిగిన అన్యాయం కాదా? కాబట్టి ఈ మంత్రుల కమిటీని స్వాగతించే ప్రసక్తే లేదన్నారు. . వర్గీకరణ కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, దగ్గరుండి కథ నడిపించిన దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలలకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తితో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమానాడు మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, దుబాసి సంజీవ్, రాగుల బాబు, ఎండపల్లి వినోద్, టంకరి ప్రశాంత్ పాల్గొన్నారు.

మార్కండేయ గణేష్ వద్ద అన్నదానం

నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలోని మార్కండేయ గణేష్ మండలి వద్ద శనివారం గ్రామానికి చెందిన కల్లేటి శ్రీనివాస్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్, నాయకులు కొడపాక శివశంకర్, టైలర్ కిష్టయ్య, నగేష్, కొడపాక ఉమామహేశ్వరరావు, పల్లె లక్ష్మణ్, మధునాల అరవింద్, పల్లె ప్రసాద్, బీకొండ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి హెూమం

నవతెలంగాణ-పాపన్నపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వేడుకలు నిర్వహించారు. పాపన్నపేట నవయువ సేవా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు దిగంబర శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి హెూమం నిర్వహించారు. తదుపరి అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్, నిటలాక్షప్ప, శ్రీకాంత్ అప్ప, భారాస నాయకులు బాలాగౌడ్, గురుమూర్తి గౌడ్, నిర్వాహకులు సురేందర్ సింగ్, వికాస్, సాయి ప్రశాంత్, ఆంజనేయులు, నితిన్ గౌడ్, విక్రం రాజు, సహదేవ్, రాజేష్, శివాజీ, తదితరులున్నారు.

శివశక్తి యూత్ ఆధ్వర్యంలో చండీయాగ పూజ

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన చండీయాగంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివశక్తి యూత్ అసోసియేషన్ మెంబర్స్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, కోడిప్యాక నారాయణ గుప్తా, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్,పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు,పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష కుల బహిష్కరణ కారకులను వెంటనే అరెస్టు చేయాలి

ఎమ్మార్పీఎస్ డిమాండ్

నవ తెలంగాణ-వెల్దుర్తి



మెదక్ జిల్లాలో రోజురోజుకు దళితులపై అరాచకాలు పెరిగిపోతున్నాయని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ మండిపడ్డారు శనివారం మాసాయిపేట మండల కేంద్రంలో ఓ సమావేశంలో ఆయన మాట్లాడారు జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మాదిగలను గ్రామంలోని వినాయకుని వద్ద కొబ్బరికాయ కొట్టనివ్వలేదని అదే విధంగా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన మాదిగల మీద బోనాల పండుగ రోజు దాడి జరిగిందన్నారు మనోహరాబాద్ మండలం గౌతౌజ్ గూడెం గ్రామం చెందిన మాదిగ కుటుంబం డప్పు కొట్టడం లేదని కుల బహిష్కరణ జరిగిందన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో అధికారుల అలసత్వం వలన గ్రామాల్లో దళితుల మీద దాడులు దౌర్జన్యాలు కుల బహిష్కరణలు పెరిగాయన్నారు అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. దళితులపై దాడులు దౌర్జన్యాలు చేసిన వారితో పాటు కులం బహిష్కరణకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో రాజకీయ నాయకులు తమ అధికార బలాన్ని ఉపయోగించి కేసులను నీరు జార్చే కుట్రలను తిప్పికొడతామన్నారు. దళిత బాధితులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణ కార్యక్రమం

నవతెలంగాణ-గజ్వేల్

అన్నదానం మహాదానమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఒంటేరు నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో పలు వినాయకుల మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎంతోమం దికి కొంత ఆకలి తీర్చే మార్గం ఉంటుందని వారు అన్నారు. అంతేకాకుండా వినాయక మండపం వద్ద నిత్యం తొమ్మిది రోజులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా వారిని అభిన ందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

శనివారం మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాదాడి వినయ్ రెడ్డి మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని అతిపెద్ద వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసిన యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యుల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర ఆలయం ఎదురుగా వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో వేంకటేశ్వర ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. వినాయక నవరాత్రోత్సవంలో భాగంగా నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు.అదే విధంగా సాయంత్రం మాజీ సర్పంచ్ సాధుల రాణి ఆత్మారాములు ఇంటి సమీపంలో బీసీ కాలనీ (చేరిలా) వద్ద ప్రతిష్టించిన వినాయక విగ్రహ మండపంలో వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండపాల నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -దుబ్బాక

పట్టణ కేంద్రంలోని 12 వ వార్డు లో జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద శనివారం హెూమం, విశేష పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, మండప నిర్వహకులు, పలువురు పాల్గొన్నారు.

'ఉయ్యాల గణపతి '

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరికొత్త రీతిలో ఆలోచించిన యువకులు ఏకంగా డీసీఎం వ్యాన్ లో 'ఉయ్యాల గణపతి 'ని ఏర్పాటు చేశారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడు లో 'స్కై బ్లూ యూత్' అసోసియేషన్ ఆధ్వర్యంలో వినూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఉయ్యాల గణపతి ప్రతిమ పలువురిని విశేషంగా ఆకట్టుకుంటుంది.16 మంది యువకులు గత 13 ఏళ్లుగా విభిన్న ఆకృతుల్లో గణనాథుల్ని నెలకొల్పుతున్నామని స్కై బ్లూ యూత్ సభ్యులు అమరేందర్ రెడ్డి,తౌడ బాబు తెలిపారు. యువకులు విభిన్న రంగాల్లో రాణించాలని, అందుకు వినూత్నంగా ,నిత్య నూతన ఆలోచనలతో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. సభ్యులు పున్నబాబ్, పలువురు ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో బీసీ కాలనీలో గల పోచమ్మ గుడి దగ్గర నెలకొల్పిన వినాయకుని శనివారం వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ అద్వర్యంలో మర్కుక్ ఎస్ఐ దామోదర్ ,మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ నాయకులు, తదితరులున్నారు.

నవ తెలంగాణ - సిద్ది పేట

పట్టణంలోని 18 వ వార్డులో శనివారం గల్లీ క గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా అర్చకులు రమేష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల గ్రామమైన శేరిపల్లి లో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెయిన్ బో యూత్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం గ్రామ హనుమాన్ ఆలయంలో గ్రామ పురోహితులు అనిల్ శర్మ ఆధ్వర్యంలో చంద్రం పెట్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హనుమాన్ ఆలయంలో చంద్రం పెట్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, జనులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో యూత్ సభ్యులు నీరోళ్ళ కుమార్, బండారు మధు యాదవ్, అక్షయ్, సుభాష్, హరీష్, మణికంఠ, నవీన్, శ్రీకాంత్, మహేష్, వేణు యాదవ్, శ్రీధర్ యాదవ్, సందీప్, సూరజ్, గజవెల్లి ప్రశాంత్, ఇండ్ల ప్రశాంత్, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణా గౌడ్ గ్రామస్తులు కుంటోల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం గణనాథుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ ఐ విజయ్ కుమార్ దంపతులు. ములుగులో పిఎస్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సభ్యులు ఎస్ఐ దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ గణనాథుల ఆశీర్వాదల వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు అంజనేయులు, చెంది తిరుపతి , సాయి కిరణ్, మణికుమార్, రాజు, శ్రీను తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
ఆదివారం | 15 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గానికి తీరనిలోటు




- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-జగదేవపూర్, మర్కుక్

కార్మిక కర్షక పక్షపాతి సీతారాం ఏచూరి మరణం శ్రామికులకు ,అణగారిన వర్గాలకు తీవ్రనిలోటని సిఐటీయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సీఐటీయూ, కెవిపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో జగదేవపూర్ ,మర్కుక్ మండలాల్లో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గాలకు, అణగారిన కులాలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. దేశంలో మహిళలపై దాడులు వాటన్నిటికీ రక్షణగా ఏచూరి నిలబడ్డారని రాజ్యాంగ విలువల కోసం రక్షణ కోసం దేశంలోని లౌకిక పార్టీలను ఏకం చేసి ప్రజాస్వామ్య హక్కుల కోసం నిలబడ్డారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని భారత రాజ్యాంగం రక్షణ కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మరాటి బాలస్వామి, దుర్గయ్య ,సతీష్, సిఐటియు నాయకులు కనకయ్య ,యాదగిరి, కనుకవ్వ వెంకటచారి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీ సమస్యలను పరిష్కరించి ప్రాథమిక పాఠశాలను బలోపేతం చెయ్యాలి



- టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్

ఎస్‌జీటీ సమస్యలను పరిష్కరించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తానిచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. ఎస్ జి టి ఉపాధ్యాయులకు పిఎస్‌హెచ్‌ఎం గా ప్రమోషన్ ఇచ్చి ఎస్‌జిటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, జిల్లా కార్యదర్శి గజ్వెల్ వెంకట్ కిరణ్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో మార్పు మొదలు అయిందని, అని ఇలాగే ముందుకు సాగాలి అని ఆయన సూచించినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పై ఆరా తీశారని, ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారని తెలిపారు. సిద్దిపేట నుంచి హరీశ్ రావు ని తరిమికొట్టాలని, కాంగ్రెస్ జెండా ఎగరువేయాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అందరూ పనిచేయాలని అన్నారు.

ప్రజా పాలన దరఖాస్తులను ప్రభుత్వం పట్టించుకోదా



- గజ్వేల్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ పంగా మల్లేశం

నవతెలంగాణ-గజ్వేల్

ప్రజా పాలన దరఖాస్తులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని గజ్వేల్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ పంగ మల్లేశం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట సమావేశాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకున్న వాటికి ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. సైట్లన్నీ మూసి వేసిందన్నారు. ముఖ్యంగా పేదలకు అందవలసిన ఉచిత గ్యాస్ సైట్లు ఇప్పటివరకు తిరిగి ప్రారంభించలేదు అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ మృతి



నవతెలంగాణ-సిద్దిపేట

తిరుపతి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దిపేటకు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ బల్ల రాజేందర్ 13న మృతి చెందారు. 1980 నుంచి సిద్దిపేటలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న ఈయన స్థానిక భారత్ నగర్‌లో రాజరాజేంద్ర ఫోటో స్టూడియోను నిర్వహించారు. ఎంతో మంది ఫోటో గ్రాఫర్లకు శిక్షణ ఇచ్చి ఫోటో గ్రాఫర్లుగా తీర్చిదిద్దారు. కొంత కాలం సిద్దిపేట ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. నిరుపేద అయిన రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, ఫోటోగ్రాఫర్‌లు విజ్ఞప్తి చేశారు. మృతునికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆదివారం రాజేందర్ అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

టీపీటీఎఫ్ నంగునూరు మండల శాఖ కార్యవర్గం




నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నంగునూరు మండల కార్యవర్గాన్ని శనివారం రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి ప్రకటించారు. నంగునూరు మండల శాఖ అధ్యక్షునిగా పొన్నమల్ల హరికృష్ణ ,ప్రధాన కార్యదర్శిగా పి. నాగయ్య, ఉపాధ్యక్షులుగా ఎం. వెంకట్ ,ఎం. రామకృష్ణ ,పి. విజయ రాణి కార్యదర్శులుగా మధుసూదన్, సరోజ, అంబిక, ఎన్.గణపతి జిల్లా కౌన్సిలర్ లుగా కె. రవి, పి.రాజు,వై. రాజి రెడ్డి, తిరుపతి, సుశీల ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం.డి. మహబూబ్ అలీ, జీవో కమిటీ కన్వీనర్ గా ఎస్. సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేసే ఎస్.జీ.టీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాల్సిందిగా డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తిరుపతి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నమల్ల రాములు, జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ ప్రొసీడింగులు పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రూ.500లకే గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరైన ప్రొసిడింగ్లను అందించినట్లు కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. శనివారం ముత్రాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ అందేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో చాలామంది ప్రజలు ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సైటు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.


టీడీపీఎస్ మండల అధ్యక్షులుగా సుండు పర్శరాములు నియామకం



నవతెలంగాణ -నంగునూరు

తెలంగాణ దళిత పరిరక్షణ సమితి (టీడీపీఎస్) నంగునూరు మండల అధ్యక్షునిగా సుండు పర్శరాములు ను నియమించారు. నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగాల బాబు, జిల్లా అధ్యక్షులు నడిమింటి కిషోర్, దళిత నాయకులు ఐరేని మల్లేష్, పుల్లూరు మహేందర్, ఐరేనీ అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుండు పర్శరాములు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దళితుల శ్రేయస్సు, సంక్షేమం కోసం, దళితులపై జరుగుతున్నటువంటి దాడులను, దౌర్జన్యాలను అన్యాయాలను అక్రమాల నుంచి పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు.


గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు దర్శించుకున్నారు. ప్రథమ పూజ విగ్నేశ్వరున్ని పూజిస్తామని, అన్ని కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థిస్తామని చెప్పారు. ఆ విగ్నేశ్వరుని అనుగ్రహంతో అందరు సుభిక్షంగా ఉండాలన్నారు. పట్టణంలోని 3 వార్డ్ పరిధిలో, బారత్ నగర్ లోని చైర్మెన్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన, గణేష్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రశాంత్ నగర్ లోని పలు గణనాథులను దర్శించుకున్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి కవితాంజలి



చరిత్ర మరువలేని విప్లవ వీరా
నవయుగమును నిర్మించగ కదిలిన చేగువేరా
ప్రతి జన ఉశ్వాస నిశ్వాస ధోరణిలో వినిపించు నామమతడు
జనుల ప్రతి ఉత్తేజ నిత్తేజ దారులలో కనిపించు సింహద్వారమతడు
అస్తమించిన సంధ్యా సూర్యుడి కిరణము ప్రతిభింబించెను వెన్నెల కాంతిగా
నేల రాలిన అరుణ ఆకులు విప్లవ వృక్షమంచున మరల చిగురించెను అఖిల కాంతిగా
నిశి కమ్మిన ప్రతి కన్నుల ఉదయించిన ఉషోదయపు తొలి రవి కిరణమతడు
నిశి విడిచిన అందాల రంగుల లోకాన ఉదయించిన తొలి శ్వేతా కిరణమతడు
మతోన్మాద మనుగడకు మరణశాసనం రాసిన మహోన్నత శిఖరమతడు
మదమెక్కిన గజములైన మోకరిల్లె దర్శించగనే తన రూపము
తను నడిచిన ప్రతి పిడుగు అడుగులతో జనుల పిడికిళ్ళ బిగించెను తన విప్లవ ప్రయాణము
జనుల ప్రతి హృదయార్చనలో వినిపించు నినాదమతడు
నిరంతరముగా అనంతముగా నిఖిలమై జీవించే మహోదయ
మహోన్నత మహాత్మ అరుణ తార సీతారాం ఏచూరి అతడు

- నిఖిల్ స్టాలిన్
8688064238

లాటరీ తగిలింది... కల మిగిలింది

- మళ్లీ సర్వే చేస్తానంటున్న అధికారులు




నవతెలంగాణ-గజ్వేల్

లాటరీ పద్ధతిలో ఇల్లు వచ్చిన అందులో చేరే కల మాత్రం నెరవేరడం లేదు. లాటరీ తీసి రెండేళ్లకు సమీపిస్తున్న పేదలకు మాత్రం గృహప్రవేశం కలగలేదు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి సంగాపూర్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లొల్లి ఇంకా కొలిక్కి వచ్చే అవకాశం లేదు. లాటరీ పద్ధతిలో ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు ఇప్పటివరకు అందజేయలేకపోయారు. సర్వం కోల్పోయిన మల్లన్న సాగర్ నిర్వాసితులు 600 ఇళ్లలో నివాసముంటున్నారు. రెవెన్యూ అధికారులు ఖాళీ చేయాలని ఇటీవల ఏర్పాటుచేసిన నిర్వాసితుల సమావేశంలో కోరగా తమకు ప్యాకేజీ ప్లాట్లు ఇతర సౌకర్యాలు కల్పించిన తర్వాత ఖాళీ చేస్తామని కరాకండిగా తెలిపారు. పూర్తి ప్యాకేజీ ఇతర సౌకర్యాలు వచ్చిన వారందరూ ఖాళీ చేయవలసిన అవసరం ఉందని గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్ నిర్వాసితులకు సూచించారు. మరో మారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సర్వే నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. డబుల్ ఇళ్లపై మరోసారి సర్వే నిర్వహించే అవకాశం చెయ్యాలని నిర్ణయం చేశారు. ఇటీవల సిద్దిపేటలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ పరిధిలో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీలో నెలగొన్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలు తీసుకున్న నిర్ణయాలు నిర్వాసితులకు సమావేశాలు ఏర్పాటు చేసి వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఇటీవల డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్దిదారులకు అందజే సేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బన్సీలాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం ప్రస్తుతం డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసముంటున్న మల్లన్నసాగర్ భూనిర్వా సితులతో సమావేశమయ్యారు. కాలనీలో నివాసం ఉంటున్న ఒక్కొక్కరిని పిలిచి వారికి రావాల్సిన నష్టపరిహారం, ప్యాకేజీ, ప్లాటు ఇతరత్రా సదుపాయాలపై ఆరా తీశారు. ప్లాటు, ఇల్లు పొందిన నిర్వాసితులు తక్షణమే డబుల్ ఇళ్లను ఖాళీ చేయాలని కోరారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు అందించేందుకు మల్లన్న సాగర్ భూనిర్వాసితులు సహకరించాలన్నారు.

ఇక్కడ ఉంటున్నది..

600 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు తాత్కాలిక నివాసాన్ని కల్పించారు. 2020-21లో రిజర్వాయర్ ప్రారంభం సమయంలో గజ్వేల్లోని మల్లన్నసాగర్ నిర్వాసి తులకు ఇళ్లు పూర్తి చేయకపోవడం, పలువురు డబుల్ బెడ్రూం ఇళ్లు వద్దని ప్లాట్ కేటాయిస్తే తమకు నచ్చినట్టు ఇల్లు కట్టుకుంటామని చెప్పడంతో తాత్కాలిక నివాసంగా డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించారు. తర్వాత ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయడం, ఇళ్లను అప్పగించడంతో కొందరు మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లను ఖాళీ చేశారు. ఇంకా 598 మంది ఖాళీ చేయలేదు. మరో పక్క ఈ ఇళ్ల కోసం ప్రభుత్వం లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసింది. కానీ ఇళ్లలో నిర్వాసితులు ఉండడంతో లబ్దిదారులకు అప్పగించలేదు. దీంతో డబుల్ బెడ్రూం లబ్దిదారులు నిత్యం మల్లన్నసాగర్ నిర్వాసితులతో గొడవకు దిగుతున్నారు. ఈ క్రమంలో పలుమార్లు అధికారులు నిర్వాసితులను, డబుల్ బెడ్రూం లబ్దిదారులను బుజ్జగించారు. తాజాగా డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్డీవో, అధికారులు విచారణ చేపట్టారు. ఇల్లు లేదా ప్లాట్ పొందిన లబ్దిదారులు వెంటనే తాత్కాలిక నివాసాన్ని ఖాళీ చేసి సొంత ఇళ్లలోకి వెళ్లాలని అధికారులు కోరుతున్నారు.

391 మందికి పూర్తయింది.

. ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా 391 మంది నిర్వాసితులకు ప్యాకేజీ పరిహారం ఇల్లు ప్లాటు కేటాయించడం పూర్తయిందని అధికారులు తెలిపారు. అయితే నిర్వాసితులు పూర్తిస్థాయిలో నష్టపరిహారం ప్యాకేజీ ఇల్లు ప్లాటు అందజేయాలని అధికారులను కోరారు. అప్పుడే ఇండ్లను పూర్తిగా ఖాళీ చేస్తామని చెప్పారు. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై మరోసారి సర్వే నిర్వహించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఉద్యమాల రూపశిల్పి, ఆచరణకు మార్గదర్శి సీతారాం ఏచూరి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ






నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం అనేక ఉద్యమాలను రూపొందించి పోరాడిన నాయకుడని, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన మహనీయుడు ఉద్యమాల రూపశిల్పి, ఆచరణకు మార్గదర్శి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కొనియాడారు. సీతారాం ఏచూరి సంతాప సభ సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అధ్యక్షతన జరిగింది. మొదట సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే బహుముఖ ప్రజ్ఞాశీలిగా ఢిల్లీ జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో మూడుసార్లు గెలిచిన నాయకుడని మార్క్సిజం- లేనిన్ నిజాన్ని అధ్యయనం చేసి దేశంలో కష్టజీవులను దోపిడి నుంచి విముక్తి చేసి సమ సమాజాన్ని నిర్మించాలనే గొప్ప ఆశయంతో తన జీవితం మొత్తం ఆదర్శప్రాయంగా గడిపారని, కష్టజీవుల విముక్తి కోసం తుది శ్వాస విడిచే వరకు పోరాడిన గొప్ప పోరాట యోధుడు మార్క్సిస్టు మేధావి అన్నారు. సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం), వామపక్షాలకే కాకుండా యావత్ దేశానికి తీరని లోటని సంతాపం వెలిబుచ్చారు. గొప్ప సైద్ధాంతిక నిబద్ధతగల నేత, మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై అనర్గళంగా మాట్లాడగలిగిన సీతారాం ఏచూరి మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రజలను కష్టాల నుంచి విముక్తి చేయడం కోసం దేశ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించేవారని అన్నారు. 50 ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశా నిర్దేశం చేశారని,పార్టీలకతీతంగా అందరూ అభిమానించే గొప్ప నేత సీతారాం ఏచూరని, దేశంలో వామపక్ష ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో అనేక శక్తులను ఐక్యం చేయడంలో తను తీసుకున్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన నాయకుడని అన్నారు. సీతారాం ఏచూరి బ్రతికినంత కాలం ప్రజల కోసమే బ్రతకాలని మరణించిన తర్వాత కూడా తన భౌతిక కాయాన్ని వైద్య పరిశోధనల కోసం వైద్య కళాశాలకు అందించి మరణించిన తర్వాత కూడా తన దేహాన్ని ప్రజలకు అర్పించిన గొప్ప త్యాగధనుడన్నారు. సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ఆశయ సాధన కోసం కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

పేదలకు నిరంతరం అండగా ఉండే సీతారాం ఏచూరి, మృతి చెందడం దేశానికి తీరని లోటు అని. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నారదాసు కనకయ్య, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఏచూరి చిన్నతనం నుంచి విప్లవ భావాలకు ఆకర్షితుడై భగత్ సింగ్, స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐలో చేరి విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి. ఎంతటి వారినైనా అన్యాయంపై నిలదీసే దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తిగా కమ్యూనిజానికి దిశ నిర్దేశకుడిగా ఒక శక్తిగా ఉండేవాడని ఆయన తెలిపారు. అనునిత్యం పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక వర్గం కోసం దేశ రక్షణ కోసం పరితపిస్తూ ఉండేవాడని చివరికి తన దేహాన్ని కూడా దేశం కోసం అంకితం చేసిన మహానుభావుడని అన్నారు. ఈ సభలో మండల కమిటీ సభ్యులు బేజాడి మల్లారెడ్డి జక్కుల ఎల్లయ్య, నాయకులు గుడ్ల రమేష్ , కింగర్ల నర్సయ్య, కిన్నర్ల రాజయ్య ,పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు భారతదేశానికి తీవ్రమైన లోటని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వలిహమ్మద్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ అన్నారు. శనివారం కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభను ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండదని లౌకిక ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం ఏచూరి కృషి చేశారని అన్నారు. కార్మికుల ఉద్యోగుల అన్నగారిన వర్గాల హక్కుల కోసం పోరాటాలకు. అండదండలు ఇచ్చారని అన్నారు. ఉన్నత కులంలోని పుట్టి మేదో సంపత్తి కలిగిన సీతారాం ఏచూరి అనేక రకాల సౌకర్యాలు ఉన్న తన కుటుంబంలో అనేకమంది ఐఏఎస్‌లో ఉన్న శ్రామిక ప్రజానీకం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డారని అన్నారు. 1996లో యునైటెడ్ ప్రభుత్వం ఏర్పాటులో, యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కనీసం ఉమ్మడి కార్యక్రమం రాయడంలో, ఇండియా కూటమి ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర కీలకంగా ఉందని అన్నారు. పదవులు కోరికలు లేకుండా సామాన్య ప్రజల రక్షణ కోసం నిలబడ్డారని కార్మిక రైతాంగ పోరాటాలకు బాసట గా ఉన్నారని తెలిపారు. ఆయన ఆశయం కోసం రాజ్యాంగ విలువల కోసం రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, వెంకట చారి, రాజు, స్వామి, యూటీఎఫ్ నాయకులు, పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఎప్పుడు అండగా ఉంటాం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ (అర్బన్ ప్రెస్ క్లబ్) కార్యాలయాన్ని శనివారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రారంభించారు. కార్యాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అర్బన్ కమిటీని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఐక్యతకు మారుపేరుగా నిలుస్తూ సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి జర్నలిజంలో మరింత రాణించాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అర్బన్ మీడియా కమిటీని అభినందించారు. జర్నలిస్టులపై అనేక నిర్బంధాలు దాడులు జరుగుతున్నాయని ఇది సమాజ ఉనికికే ప్రమాదంగా మారుతుందని అన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ అర్బన్ మీడియా జర్నలిస్టులు దినదినాభివృద్ధి చెందడం ఆనందంగా ఉందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ సంపత్ రెడ్డి, నంగునూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సోమిరెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు రంగాచారి, ఆయా పత్రికల జిల్లా స్టాపర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అర్బన్ కమిటీ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నంగునూరు, నారాయణరావుపేట్, బెజ్జంకి మండలాల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేసే ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, బిఈడి అర్హత ఉన్న ఉపాధ్యాయుల కు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, బకాయిలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, బకాయి పడ్డ ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు కాక, పర్యవేక్షణ అధికారి పోస్టులు, జూనియర్, డిగ్రీ కళాశాల లెక్చరర్ పోస్టులు భర్తీకాకుండా ఉండటం మూలంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. వెంటనే ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి, ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నమల్ల రాములు, జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల జీవనోపాధి, ఆర్థిక అభివృద్ధికి కోసం కృషి చేస్తా



నవతెలంగాణ-దుబ్బాక

పద్మశాలి కులస్తులకు జీవనోపాధి మార్గాలను చూపించడం, సమాజ ఆర్థిక అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అధ్యక్షుడు జిందం గాలయ్య అన్నారు. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తానన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని పద్మశాలి సమాజం నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా జిందం గాలయ్య తన సమీప ప్రత్యర్థి గాజుల తిరుపతిపై భారీ విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా గూడూరు ఎల్లప్ప, కార్యదర్శి గా బింగి రమేష్, సహాయ కార్యదర్శిగా సామలేటి అర్జున్, కోశాధికారిగా కారంపూరి గురుచరణ్‌లు గెలుపొందారని ఎన్నికల నిర్వాహకులు గాజుల రామచంద్రం తెలిపారు. ఈ సందర్భంగా సమాజం ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష అధ్యక్షకార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం పెద్దలు, పలు పాండీల అధ్యక్షులు, సమాజ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దాడుల సంస్కృతి సరి కాదు



నవతెలంగాణ-సిద్దిపేట

దాడుల సంస్కృతి సరి కాదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు బాగా పెరిగిపోయాయి అని, ప్రజా ప్రతినిధులకు గౌరవం లేకుండా పోతుందని బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు నాగవ్వ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లపై దాడులు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఖమ్మంలో వరద బాధితులను పరామర్శ కోసం వెళ్తే అక్కడ కూడా ఆ దాడులు చేయడం గతంలో ఎప్పుడైనా జరిగిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎప్పుడూ కూడా ఇట్లాంటి దాడులకు పాల్పడలేదని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిమీద అరికపూడిగాంధీ దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యేలను హైదరాబాదులో అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తిప్పడం, శారీరకంగా ఇబ్బందుల గురి చేయడం సరికాదన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని అన్నారు. ప్రజలే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు పోశవ్వ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రం నుంచి కేసీఆర్ కుట్రలు

- హైదరాబాద్ ఇమేజ్ ని దెబ్బతీసేందుకు యత్నం
- గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

వ్యవసాయ క్షేత్రంలో ఉంచి హైదరాబాద్ ఇమేజ్ ని దెబ్బతీసేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయన ప్రశాంతంగా ఉన్న హైదరాబాదును అల్లర్లు సృష్టించి రాజకీయ లబ్ది పొందేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లలో 32 మంది ఎమ్మెల్యేలను బీ ఆర్ఎస్ లో చేర్చుకున్న బీ ఆర్ఎస్ నీచ చరిత్ర మరువద్దు నీ అన్నారు. ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని, దళిత నాయకుడు ప్రతిపక్ష నేత గా చూడలేక పోయిన నీచ చరిత్ర కేసీఆర్ దని అన్నారు. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీయడానికి కేసీఆర్ కుట్ర పన్నుతుండగా, అందులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పావుగా మిగిలిపోక తప్పదని ఎద్దేవా చేశారు. మళ్లీ ప్రాంతీయతత్వం, వేర్పాటువాదాన్ని తెరపైకి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. అయితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ పార్టీకి తగిన బుద్ధి చెప్పినప్పటికీ, కేటీఆర్, హరీష్ రావులకు బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి బయటపడుతున్నందునే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పీఏసీ గొడవ తెరపైకి తెచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, అజ్గర్, దప్పు గణేష్, పాల్గొన్నారు.

వేంకటేశ్వర మాస కల్యాణోత్సవం

నవతెలంగాణ-రాయపోల్

శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో వెంకటేశ్వర దేవాలయంలో మాస కల్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆది శివరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మాదిరిగానే సెప్టెంబర్ నెల మాస కల్యాణాన్ని ఆలయ కమిటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి కల్యాణ ఉత్సవంలో జిల్లా భావన- హరితేజ, అయిత అంజలి- శశాంక్ సాయి దంపతులు స్వామివారి కల్యాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతినెల రెండవ శనివారం స్వామివారి కళ్యాణం ఆలయ కమిటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మాజీ ఎంపీటీసీ కారణాల శ్రీనివాసరావు దంపతులు, మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా పునర్ ప్రారంభమైన ఆర్టీసీ బస్సు

- సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం చుంచనకోట, వీరన్నపేట గ్రామాల మధ్య ఉన్న మూడు కిలోమీటర్లు మట్టి రోడ్డు గుంతల మయమై గత మూడు నెలల నుంచి నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా పునర్ ప్రారంభమైందని సీపీఐ(ఎం) చేర్యాల మండలం కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు మరమ్మతులు చేయాలని గత కొద్ది రోజుల క్రితం సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. స్పందించిన ఎంపీడీవో రోడ్డు మరమ్మతులు చేపట్టి తిరిగి బస్సు ను శనివారం పున్హ ప్రారంభించారని పోరాటానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా చుంచనకోట నుంచి వీరన్న పేట మీదుగా సిద్దిపేట జనగామ హైవే రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తెచ్చామని ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం లో ఆర్ అండ్ బి అధికారులు స్పందించాలని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణానికి సరిపడా నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ చుంచనకోట గ్రామ శాఖ కార్యదర్శి పండుగ యాదగిరి, నాయకులు బొడిగం నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు



నవతెలంగాణ - సిద్దిపేట

కామ్రేడ్ సీతారా ఏచూరి మృతి పట్ల భగత్ సింగ్ వర్కర్స్ యూనియన్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పేదల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేసిన వ్యక్తి ఏచూరి అని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎలాంటి ప్రభుత్వాలు ఉన్న పేదల పక్షాన పోరాడిన వ్యక్తి అని అన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఐలయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య రాములు తదితరులు పాల్గున్నారు.

పంట పొలాల్లోకి భారీగా వర్షం నీరు

- ఎడతెరిపి వర్షాలతో పత్తి పంటకు తీరని నష్టం

నవతెలంగాణ-గజ్వేల్

ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో పత్తి పంట రైతులు అదృష్టం పండిందని భావించారు. తెల్ల బంగారం ఆర్థికంగా ఆదుకుంటుందని ఆశించిన రైతులు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. గజ్వేల్, దౌల్తాబాద్, జగదేవపూర్, సిద్దిపేట, కొమరవెల్లి, దుబ్బాక, చేర్యాల, నంగునూరు, మిరుదొడ్డి తదితర మండలాల్లో పంటను రైతులు భారీగా సాగు చేశారు. మితిమీరి వర్షం కురుస్తున్నందున పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. పూత దశలోని ఈ పరిస్థితికి రావడంతో రైతులు పంట పరిస్థితి ఏమిటని ఆవేదన చెందుతున్నారు. పత్తి సాగుపై మొదటగా అనావృష్టి నెలకొంటే.. ప్రస్తుతం అతివృష్టి నష్టాలతో ముంచెత్తుతోంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టుగా ఉన్న పత్తి చేలల్లో నీరు నిలిచింది. పంట చేనుల నుంచి నీళ్లను బయటకు తీయాలని వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. కానీ వర్షం తగ్గడం లేదు. రోజు ఏదో ఒక సమయంలో ముసురు వర్షం కురుస్తుండడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు.

1.03 లక్షల ఎకరాల్లో పత్తి సాగు

జిల్లాలో ఈసారి 5.50 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగులోకి వస్తాయని భావిస్తే ఇప్పటి వరకు 5.20 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ఇందులో వరి 3.43 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 23,500, కంది 6,800, పత్తి 1.03 లక్షల ఎకరాల్లో సాగులోకి వచ్చింది. మరో 43వేల ఎకరాలకుపైగా ఇతర పంటలు సాగులోకి వచ్చాయి. తెల్ల బంగారం'గా చెప్పుకునే పత్తితో జిల్లాకు విడదీయరాని అనుబంధం ఉంది. వరి తర్వాత పత్తి పంటనే ఇక్కడి రైతులకు ప్రధాన ఆధారం. దశాబ్దాలుగా రైతులు పత్తిసాగుపై మమకారాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. తక్కువ కాలంలో రైతులను శ్రీమంతులను చేయడం లేదా భారీ నష్టాలపాలు చేయడం ఈ పంట ప్రత్యేకత. నిజానికి ఈ సారి 1.50 లక్షల ఎకరాల్లో ఈ పంట సాగు లోకి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తే.. 47వేల ఎకరాలు తగ్గింది. గత ఏడాది పరిశీలిస్తే 7 వేల ఎకరాలు తగ్గిందని చెప్పాలి. సీజన్ ఆరంభంలో 45 రోజులపాటు వర్షాలు వత్తా లేకపోవడం వల్ల వివిధ పంటల సాగుపై నీలినీడలు కమ్ముకుంటాయనుకున్న దశలో వర్షాలు ఊపందుకున్నాయి. దీంతో క్రమంగా సాగు పెరుగుతూ వచ్చింది. జూన్ నెలకు సంబంధించి ఇక్కడ 104.9 మి.మీల సాధారణ వర్షపాతానికి గాను 141.3మి.మీలు నమోదు అయింది. , జూలై నెలలో 187.1మి.మీల సాధారణ వర్షపాతానికి 189.8మి.మీలు నమోదైంది. ఆగస్టు నెల వచ్చేసరికి..172.8మి.మీల సాధారణ వర్షపాతానికి గాను 218.5మి.మీల వర్షపాతం నమోదైంది. తాజాగా సెప్టెంబర్ నెల వచ్చేసరికి 1న 72.6మి.మీలు, 2న 100,1మి.మీలు, 3న 13మి.మీల భారీ వర్షపాతం నమోదైంది.



వారం రోజులుగా కురుస్తున్న వర్షం

జగదేవ్ పూర్ మండలం అవిరాజపేటలో పత్తి చేనులో నీరు నిలిచిపోవడంతో నీటిని బయటికి తీయడానికి రైతులు కాలువలు తీస్తున్నారు. వారం రోజులకుపైగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటం వల్ల పత్తి నీట మునిగి రంగుమారుతోంది. మరోవైపు వేరుకుళ్లు ఇతర తెగుళ్ల విజృంభించే ప్రమాదముంది. కాలం కలిసొస్తే మంచి దిగుబడులు రావడంతోపాటు ధర కూడా ఆశించిన విధంగా పలకవచ్చనే ఆశతో రైతులు పత్తిని సాగు చేస్తుండగా... అతివృష్టి వారి ఆశలపై నీళ్లు చల్లింది. ఇదేవిధంగా వర్షాలు కొనసాగితే చెలక, నల్ల రేగడి భూముల్లో పత్తికి నష్టం తీవ్రత అధికంగా పెరగనున్నది. అంతేగాకుండా గడ్డి విపరీతంగా పెరిగిపోవడం, మొక్కలకు వేరు తెగుళ్ల వ్యాపించే అవకాశమున్నది. జిల్లాలో వరి తర్వాత రెండోస్థానంలో రైతులు పత్తినే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయగా. మొక్కజొన్న, ఇతర పంటలు కొద్ది విస్తీర్ణంలో సాగులోకి వచ్చాయి. రెండో ప్రధాన పంటగా సాగు చేసిన పత్తికి నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడటం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. సిద్దిపేట జిల్లాలో ఒక్కొక్క రైతు పత్తిని రెండు మూడుసార్లు విత్తడం జరిగింది. వర్షాభావం మూలంగా రైతులు వర్షం పడినప్పుడల్లా పత్తి విత్తనంతో చివరకు అతివృష్టితో నష్టపోయే పరిస్థితికి వచ్చింది.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గజ్వేల్



రాజకీయంగా పబ్బం గడిపేందుకు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇలా చేయడం సిగ్గుచేటని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు కన్నా యాదవ్ అన్నారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ రెచ్చగొట్టే మాటలను మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇష్ట సారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆ విషయాన్ని ఖండించవలసిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రోత్సహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యే పై దూషించినప్పుడు శాంతింప చేయాలి తప్ప ఆ విషయాన్ని మరింత రాద్ధాంతం చేసే విధంగా ప్రోత్సహించడం బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు తగదన్నారు. వర్షాలు వస్తే మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా బురద నీటితో నిండిపోయిందని ఆయన ఆవేదన చెందారు. ఏ పనులు కూడా పూర్తి చేయలేదని ఆయన చెప్పారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మర్కూక్

దేశంలో సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజెప్పడం పరిపాలన సులభతరం చేయడానికి, దేశ ఐక్యతకు హిందీ భాష దోహదపడుతుందని పాములపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లతీఫ్ సైదా అన్నారు. పాములపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో హిందీ దివస్" ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిందీలో నిర్వహించిన క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల్ని అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం, తదితరులున్నారు.

హరీశ్ రావు పై అభిమానాన్ని చాటుకున్న షాపింగ్ మాల్ యాజమాన్యం

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలో రాధా కలెక్షన్ షాపింగ్ మాల్ వారు మాజీ మంత్రి హరీశ్ రావు పై ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. నూతనంగా షాపును ప్రారంభించిన ప్రవీణ్ రాధ దంపతులు హరీశ్ రావు చిత్రపటాన్ని దారాలతో వేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో హరీశ్ రావుకు వారు అందించారు. ఈ దారం అల్లికకు దాదాపు 15 రోజులు పట్టిందని వారు తెలిపారు. వారి అభిమానానికి హరీశ్ రావు మంత్ర ముగ్దుడైయ్యాడు. వారిని అభినందిస్తూ, మీ అభిమానాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటా అంటూ ఫిదా అయ్యాడు.

పద్యాలు చిరస్థాయిగా నిలుస్తాయి

నవతెలంగాణ-సిద్దిపేట



నీతిని పంచుతున్న పద్యాలు పది కాలాలపాటు నిలుస్తాయని కవి, గాయకులు వరుకోలు లక్ష్మయ్య అన్నారు. శనివారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో పద్య కవి, అవధాని బండకాడి అంజయ్య గౌడ్ రచించిన లక్ష్మీశతకం పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్య సాహిత్యం నేడు ఎంతో అవసరమని అన్నారు. కృష్ణం వందే జగద్గురు అధ్యక్షులు సింగీతం నరసింహారావు మాట్లాడుతూ ఎంతో అర్థవంతమైన పద్యాలు సమాజ శ్రేయస్సు కొరకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న బాలకిషన్

నవతెలంగాణ-చేర్యాల



సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ప్రయివేటు పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాల డైరెక్టర్ బాలకిషన్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాల యజమాన్యాలు బాలకిషన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నాగయ్య

- టీఎల్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సింగపాక కైలాస్

నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే నెలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో టీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య బరిలో ఉంటున్నట్లు ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కైలాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాగయ్య గెలుపు కోసం ప్రయివేట్ ఉపాధ్యాయ, అధ్యాపకులు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో అధ్యాపకుల సమస్యలపై గత 18ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యమ పోరాట స్ఫూర్తిని నాగయ్య నింపినట్లు గుర్తు చేశారు. వచ్చే నెలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తాము ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. నాగయ్యకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు అన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలకు కేఆర్ఆర్ ఆర్థిక సహకారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 27 ,28, 29 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన క్రీడా పోటీలకు కే ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు.ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన బహుమతులు, భోజనం సౌకర్యం, క్రీడా సామాగ్రి మౌలిక సదుపాయాల కోసం రూ.1 లక్ష 20 వేలను విరాళంగా ఇవ్వడం జరిగిందని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ చెప్పారు. ఈ సందర్భంగా శనివారం దుబ్బాకలో రజనీకాంత్ రెడ్డి ని ఎంఈఓ ప్రభుదాస్ ,మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పీసీసీఅధ్యక్షుడిని కలిసిన చంద్రశేఖర్

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ మాజీ అధ్యక్షులు చొప్పదండి చంద్రశేఖర్ తెలిపారు. ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ జగదేవపూర్ మండల నూతన కార్యవర్గము ఎన్నిక

నవతెలంగాణ-జగదేవపూర్



పీఆర్‌టీయూటీఎస్ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షుడుగా చిలుకూరి వెంకట్రాంరెడ్డి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాత్లావత్ బొద్దు నాయక్ అసోసియేట్ అధ్యక్షులుగా నగేష్, ఉపాధ్యక్షులుగా భగవాన్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా అనురాధ, కార్యదర్శిగా రంజిత్ కుమార్, మహిళా కార్యదర్శులుగా విజయలక్ష్మి, గోపికళలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండేళ్ల కాలానికి మా అందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ప్రతి ప్రాథమిక సభ్యునికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని నూతన అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి అన్నారు. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ సమావేశములో పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రఘురాములు, మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ మాధవరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు, ఎన్నికల అధికారులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు,వివిధ మండలాల అధ్యక్షకార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, పాల్గొన్నారు.

త్వరతగతిన దొంగతనం కేసు చేదించిన గజ్వేల్ పోలీసులు

- రూ.80 వేల నగదు,20 తులాల వెండి స్వాధీనం
- అడిషనల్ సీఐ ముత్యంరాజు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



తాళం పగలగొట్టి ఇంట్లో చోరీకి పాల్పడ్డ వ్యక్తులను త్వరత గతినలో గజ్వేల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యంరాజు మాట్లాడుతూ గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామానికి చెందిన సిరిసిల్ల మల్లయ్య అదే గ్రామానికి చెందిన సతవ్వ మల్లయ్య ఇంటి దొంగతనానికి పాల్పడ్డారు. క్యాసారం సత్యవ్వ భర్త మల్లయ్య ఈ నెల 9 ఉదయం 10 గంటలకు ఆమె భర్తతో కలిసి ఇంటికి తాళం వేసి తాళం చెవిని ఇంటి బయట సెల్పు పెట్టి వేరే గ్రామానికి వెళ్లారు. తిరిగి తేదీ 11 నాడు రాత్రి 8:30 గంటలకు వచ్చారు. బయట ఉన్న తాళం చెవిని తీసుకొని లోపలికి వెళ్లి బీరువాను చూడగా అందులో గల నగదు రూ. 80 వేలు, వెండి పట్టగొలుసులు కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారని దరఖాస్తు ఇచ్చారు. కేసు పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ఉపయోగించి నిందితుల్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. దొంగతనము తనే చేసినట్లు ఒప్పుకున్న నిందితుని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసును త్వరగా చేదించినందుకు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, ఏఎస్ఐలు యాదగిరి, పండరి, పోలీస్ సిబ్బంది నవీన్, రవి , నరేందర్, వెంకటేష్ లను గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అభినందించినారు. రివార్డ్ గురించి సీపీకి ప్రపోజల్స్ పంపిస్తున్నట్లు తెలిపారు.

వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వినాయక నిమజ్జనా కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో మోక్ష శేష సాయి మందిరం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు ఉప్పల మెట్టయ్య పద్మా దంపతులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులను గొప్పగా నిర్వహించుకుంటున్నామని సోమవారం గజ్వేల్ లో వినాయక నిమజ్జనం ఉంటుందని ప్రజలు, వినాయక మండపం నిర్వాకులు నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుంటే గజ్వేల్ కి గొప్ప పేరు వస్తుందని ఆయన చెప్పారు. ఆటలు పాటలతో అలరిస్తు న్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీ ప్రసన్న నగర్ అధ్యక్షులు సదానందం పాల్గొన్నారు.

జోహార్
కామ్రేడ్ ఏచూరి సీతారామ్ జోహార్....

కష్టకాలంలో కష్టజీవులకు
కమ్యూనిజం అండగా ఉండాల్సిన సమయంలో
కథను నడిపించాల్సిన మీరు
ఇలా అకాస్మాత్తుగా వెళ్ళిపోతే ఎలా కామ్రేడ్....

కమ్యూనలిజం కరాళనృత్యం చేస్తూ
వికృతరూపం చూపుతున్న వేళ
కమ్యూనిజమే శరణ్యమని
గొంతెత్తి నినదించాల్సిన సమయంలో
ఇలా అర్థాంతరంగా వెళ్ళిపోతే
ఎలా కామ్రేడ్

నమ్మిన సిద్ధాంతం కోసం
జీవితమంతా పనిచేసిన
మహోన్నతుడా జోహార్...

సమాజం కోసం మీ త్యాగం
వృథా కాదు కామ్రేడ్
మీ స్వప్నం ఫలిస్తుంది

నిలువెత్తు విలువల రూపం
నింగికెగిసిపోయిందని
దిగులుచెందకండి కామ్రేడ్స్
అరుణపతాకపు రెపరెపల్లో
ఆయనెప్పుడూ ఉంటాడు...
హక్కుల ఉద్యమాలకు
స్ఫూర్తిని నింపుతూ నడుపుతాడు...

పి.వి.రావు
సీనియర్ జర్నలిస్ట్

వలలో చిక్కిన కొండచిలువ

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గౌరవెల్లి పాత చెరువులో చిట్యాల రవి అనే జాలరు శనివారం ఉదయం చేపలు పడుతున్న సమయంలో వలలో భారీ కొండచిలువ చిక్కింది. వెంటనే ఒడ్డుకు లాక్కొచ్చి గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న గ్రామస్తులు భయంతో హతమార్చారు. ఈ కొండచిలువ 22 కేజీల బరువు ఉందని ఆయన అన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గత నెల రోజులుగా సహకరి ంచిన కార్యకర్తలందరికి యూత్ కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల నాగిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. గత 30 రోజులుగా తన కోసం రాత్రి, పగలనక కష్టపడి.. జహీరాబాద్ అసెంబ్లీ అభ్యర్థిగా బలపర్చి ఓట్లు వేయించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. తనకోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ ఎల్లవేళలా ఋణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల, అసెంబ్లీ, జిల్లా,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ

- మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట

నవతెలంగాణ-అక్కన్నపేట



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని, 4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలలో భాగంగా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో రైతాంగ సాయుధ పోరాట అమరులు వేముల నర్సింహులు, చీకట్ల ముత్తయ్య,జంగపెల్లి సాయిలు స్థూపాలకు మంద పవన్ పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మంద పవన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణ ప్రజలను పన్నుల రూపాల్లో, చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్ధం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మాక్దూమ్ మోహినోద్దీను, అనభేరి ప్రభాకర్ రావు కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి పేదల పక్షాన పోరాటం నిర్వహించారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు జాగిరి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏడల వనేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శి, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలను కాపాడేందుకే హృదయాలయం ఏర్పాటు

- సద్గురు మధుసూదన సాయి



నవతెలంగాణ-కొండపాక

చిన్ని గుండెలకు ఛిద్రం పడి ఎంతోమంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని వారందరినీ కాపాడాలని తపనతో హృదయాలయాలను ఏర్పరచాలనే బాబా సంకల్పంతో పలుచోట్ల సంజీవని ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి ట్రస్ట్ సద్గురు మధుసూదన సాయి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక శివారులోని ఆనంద నిలయం ఆవరణలో సత్యసాయి సంజీవని చిన్నపిల్లల గుండె చికిత్స కేంద్ర ఆస్పత్రిని మధుసూదనా సాయి శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. అందరికీ సమానత్వం సాయి తత్వం అనే ఆలోచనతో ప్రజలకు అవసరమైన విద్యా వైద్య, చిన్నపిల్లలకు పౌష్టికాహారం, సామాజిక సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని దీనిని అభివృద్ధి చేస్తూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. పుట్టుకతో గుండె సంబంధిత వ్యాధులతో దేశంలో లక్షల మంది పిల్లలు చనిపోతున్నారని వారందరినీ బతికించాలని లక్ష్యంతో హృదయాలయాలను ఏర్పాటు చేస్తున్నమన్నారు. ప్రతి ఏటా మూడు లక్షల మంది పిల్లలు జబ్బు పడితే 30 వేల మందికి మాత్రమే చికిత్సలు అందేలా సదుపాయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఆసుపత్రి పెట్టాలని ఆలోచన వచ్చినప్పుడు గత ప్రభుత్వ కాలంలో మంత్రిగా ఉన్న హరీశ్ రావు ఎంతో సహకారం అందించాడని సద్గురు సాయి పేర్కొన్నాడు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చేసి పేద ప్రజలకు ఉచిత సేవలు అందించాలని లక్ష్యంగా సంస్థలు పనిచేస్తున్నాయన్నారు . పుట్టుకతో గుండె వ్యాధులతో ఎంతోమంది ఆపరేషన్ల కోసం ఆస్పత్రులు తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారని వెయిటింగ్ లిస్టులో ఎంతోమంది ఉన్నారని పేర్కొన్నాడు. అందుకోసమే ఆసుపత్రుల్లో త్వరగా ఏర్పాటు చేయాలని ఇలాంటివి చేస్తున్నామన్నారు. ఈ హాస్పిటల్ ఆవరణలో రీసర్చ్ సెంటర్ తో పాటు నర్సింగ్ పారామెడికల్ కళాశాలను ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు.

పేద బాలికల కోసం ఉచిత విద్య

సత్య సాయి సంస్థల ఆధ్వర్యంలో పేద ఆడపిల్లల కోసం ఉచిత విద్యను కొండపాక శివారులో ప్రశాంతి నికేతన్‌లో అందిస్తున్నామని ఇంటర్ తో ప్రారంభమైన ఈ విద్యాలయం యూనివర్సిటీగా రూపొందుకుంటున్నారు. ఇక్కడ పేద విద్యార్థులు చదువు పొందడమే కాకుండా ఉపాధి పొందే వరకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

డబ్బు ముఖ్యం కాదు మనసున్న వారు ఉండాలి

డబ్బు ఎప్పటికీ ముఖ్యం కాదని మనసున్న వారు ఉండాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి మాజీ ప్రభుత్వ సలహాదారులు కెవి రమణ చారి అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎంతోమంది డబ్బున్న కుబేరులు ఉన్నారని అలాంటివారు ఇలాంటి సేవా కార్యక్రమాలకు పేద ప్రజలకు ఉచిత సేవలు అందించడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఆనంద నిలయం ఆవరణలో 100 ఎకరాల భూమి ఉందని అందులో వృద్ధాలయం, బాలసదనం, విద్యాలయం , హృదయాలయం, దేవాలయం ఇలాంటివి ఏర్పడడం ఈ ప్రాంతం వాసుల అదృష్టమన్నారు. పల్వర్ సత్యసాయి చిల్డ్రన్స్ కార్డియాలజీ సెంటర్లో 16 వేల చిన్నపిల్లల గుండె ఆపరేషన్ చేసిన డాక్టర్ అనగ తులసి మాట్లాడుతూ పుట్టుకతో గుండె కు సంబంధించిన వ్యాధితో ఎంతో మంది పిల్లలు బాధపడుతున్నారని కేవలం 30 వేల ఆపరేషన్ మాత్రమే జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఉదయ్ పిలాని రాంప్రసాద్, బివిఆర్ మోహన్ రెడ్డి, రవి వడ్లపూడి , శరత్ మాల్యా తదితరులు మాట్లాడారు. చిన్నపిల్లల ఆపరేషన్ పొంది ఆరోగ్యంగా ఉంటున్న ముగ్గురికి ఈ సందర్భంగా మధుసూదనా సాయి సర్టిఫికెట్ బహుమతిని అందజేశారు. వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూడా కూర రఘోత్తమ్ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, చిట్టి మాధురి, పీసీసీ నాయకుడు అనంతల శ్యామ్ మోహన్, జీవన్ రెడ్డి సత్యసాయి భక్తులు, ప్రశాంతి నికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు.

గాయపడ్డ నెమలిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన వాకర్స్

నవతెలంగాణ-చేర్యాల



రోజువారీగా ఉదయం వాకింగ్ వెళుతున్న పలువురు శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల ఆవరణలో ఓ మూలన పడి ఉన్న నెమలిని గమనించి అక్కడికి వెళ్లి చూడగా నెమలికి మెడ, కాళ్లకు గాయాలు అయినట్లు వాకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్100 కు ఫోన్ చేయడంతో పోలీస్ కానిస్టేబుల్ అక్కడికి చేరుకుని నెమలిని తీసుకెళ్లి అటవీశాఖ అధికారులకు అప్పగించారు. వాకర్స్ అంబటి సిద్దయ్య, తూము నర్సింహులు, వేముల శ్రీనివాస్, మల్లేశం, సుభాష్, ప్రతాప్ రెడ్డి ఉన్నారు. కుక్కలా లేక కోతులు గాయపర్చాయ అనేది తెలియ రాలేదు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్

నవతెలంగాణ-గజ్వేల్



గత శనివారం ప్రారంభమైన గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ అన్నారు. శనివారం గజ్వేల్ లో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి మండపం వద్ద నవరాత్రోత్సవ భాగంగా ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అనేక వార్డుల్లో ఘనంగా నవరాత్రులు నిర్వహించుకుంటున్నారని ఆయన అన్నారు. అనేక యూత్ అసోసియేషన్లు, చిన్నారులు సైతం గణపతి ఏర్పాటు చేసుకున్నారని వాళ్ళందరికీ తగిన సాయం అందించినట్లు ఆయన గుర్తు చేశారు.

దశాబ్దంగా మట్టి విగ్రహాలు

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో గత పదేళ్ల నుంచి మట్టి గణపతినే ప్రతిష్టించి పూజిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న భవానిలింగం స్వామిని శనివారం ఘనంగా రామకోటి రామరాజు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులే శ్రేష్టమని గతగత పదేళ్ల నుంచి ప్రతిష్టించడం అయన భక్తికి నిదర్శనం అన్నా రు. ఈ కార్యక్రమ ంలో సాయి భార్గవశర్మ పాల్గొన్నారు.